ఇటీవల కురిసిన వర్షాలకు భూములు అదనుకు రావడంతో గ్రామాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. దుక్కులు దున్ని భూములను సిద్ధం చేసిన రైతులు వరి సాగుకు అవసరమైన విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలో సాగు అంచనా 1.62 లక్షల హెక్టార్లుగా ఉంది. రైతులకు 1,05,000 క్వింటాళ్లు అవసరంగా కాగా, ప్రభుత్వ మాత్రం 11,600 క్వింటాళ్లే ఇస్తుంది. మిగిలిన విత్తనాలు ప్రైవేటు దుకాణాల నుంచి రైతులు కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే 1061 రకంతో పాటుగా ప్రత్యామ్నాయ రకాలను సాగు చేయాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను దృష్టిలో పెట్టుకుని రైతులు మాత్రం 1061 రకం సాగుకే మొగ్గుచూపటం, ఆ విత్తనాల సప్లయ్ ఈ ఏడాది తక్కువగా ఉండటంతో విత్తనాల కోసం ఇక్కట్లు పడుతున్నారు.


చల్లపల్లిలో విత్తనాల షాపు వద్ద రైతులు

విత్తన కష్టం!

- జిల్లాలో వరి సాగు అంచనా 1.62 లక్షల హెక్టార్లు
- అవసరమైన విత్తనాలు 1,05,000 క్వింటాళ్లు
- ప్రభుత్వం సరఫరా చేసేది 11,600 క్వింటాళ్లు
- మిగిలిన విత్తనాలకు ప్రైవేటు దుకాణాలే దిక్కు
- 1061 రకం వరి వంగడంపైనే రైతుల మక్కువ
- సరఫరా తక్కువగా ఉండటంతో షాపుల వద్ద రైతుల పడిగాపులు



(ఆంధ్రజ్యోతి-చల్లపల్లి/మచిలీపట్నం): జిల్లావ్యాప్తంగా 1.62 లక్షల హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. రైతులకు 1,05,000 క్వింటాళ్ల విత్తనాలు అవసరం. అయితే ప్రభుత్వం మాత్రం 11,600 క్వింటాళ్లు ఇవ్వడానికి ముందుకొచ్చింది. చల్లపల్లి మండలంలో 13 వేల ఎకరాలు, ఘంటసాల మండలంలో సుమారు 20వేల ఎకరాల్లో వరి పంట సాగవుతుంది. గ్రామాల్లో ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధమవు తుండటంతో విత్తనాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది. బోర్లు ఉన్న రైతాంగం నారుమడులు పోసేందుకు, వాతావరణం చల్లగా ఉండటం, వర్షం కురుస్తుండటంతో వెదపద్ధతి సాగు కోసం రైతులు పొలాలను సిద్ధం చేస్తున్నారు. దీంతో విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాలు, విత్తన విక్రయ దుకాణాలకు వెళ్లి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. 30 కేజీల విత్తనాల బస్తా రైతు సేవా కేంద్రాల్లో రూ.1,110 ఉంటే బయట మార్కెట్లో రూ.1400 విక్రయిస్తున్నారు. చల్లపల్లి మండలంలో రైతు సేవాకేంద్రాల్లో ఇప్పటి వరకూ 289 క్వింటాళ్ల విత్తనాలు విక్రయించగా, ఒకటి రెండు రోజుల్లో మరో 80 క్వింటాళ్ల వరకు విత్తనాలు రానున్నట్లు అధికారులు చెబుతున్నారు. అధికశాతంగా ప్రైవేటు వ్యాపారుల వద్ద వివిధ కంపెనీల విత్తనాలను రైతులు కొనుగోలు చేస్తుంటారు. ప్రైవేటు వ్యాపారులకు సైతం ఈ సీజన్‌లో విత్తనాల సప్లయ్ తక్కువగా ఉంది.

1061 రకం వరి వంగడంపై మొగ్గు

మూడు దశాబ్దాలుగా సాగు చేస్తున్న 1061 రకం ఒక్కటే కాకుండా లాభసాటిగా ఉన్న ప్రత్యామ్నాయ రకాలు సాగు చేసేలా వ్యవసాయశాఖ రైతులకు అవగాహన కల్పిస్తోంది. 1061తో పాటు 1318, 1262, 1224 రకాలను సాగు చేయాలని వ్యవసాయశాఖ సూచిస్తున్నప్పటికీ అత్యధికశాతం మంది రైతులు మాత్రం 1061 రకాన్ని సాగు చేసేందుకే మొగ్గుచూపుతున్నారు. విపత్తులను తట్టుకోవటం, ప్రతికూల మిగతా 6లో..

ఎదురుచూసి మరీ..

1061 రకం డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేకపోవటంతో రైతులు విత్తనాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. లోడు వస్తే చాలు దుకాణాల దగ్గరకు వచ్చి వేచి చూసి విత్తనాలను తీసుకువెళుతున్నారు. ఏపీ సీడ్స్ సరఫరా చేసే విత్తనాలు రైతు సేవా కేంద్రం ద్వారా తీసుకుంటే రైతుకు వంద రూపాయలు సబ్సిడీ వస్తుంది. రైతు సేవా కేంద్రంలో విత్తనాల లభ్యత లేకపోవటంతో బయట మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. సబ్సిడీ సంగతి అటుంచి విత్తనాలు సకాలంలో దొరికితే చాలన్నట్లుగా ఉంది రైతుల పరిస్థితి. ప్రైవేటు దుకాణాలకే విత్తనాల సరఫరా తక్కువగా ఉండటంతో విత్తనాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. విత్తనాలకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో కంపెనీలు ధర పెంచేస్తున్నాయి.

డ్రగ్స్.. కస్టడీ

- విద్యార్థులే టార్గెట్‌గా డ్రగ్స్ సరఫరా
- ఎండీఎంఏ కేసులో బయటపడుతున్న నిజాలు
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- ఢిల్లీ-విజయవాడ డ్రగ్స్ సరఫరా చేసింది వీరే..
- నిందితులతో తరచూ మాట్లాడుతున్న 50 మంది
- అంతా కృష్ణా, గుంటూరు జిల్లాల విద్యార్థులే..
- విద్యార్థులు, తల్లిదండ్రులకు పోలీసుల పిలుపులు



మెథలీన్ డైయాక్సీ ఎన్ మెథాఫెటమైన్ (ఎండీఎంఏ).. విద్యా నిలయాల్లోకి చేరిందా? ఇంజనీరింగ్, ఇతర కళాశాలల్లో విద్యార్థులు ఈ డ్రగ్‌ను వాడుతున్నారా? తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బును దీనికోసం వెచ్చిస్తున్నారా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. ఢిల్లీ-విజయవాడ ఎండీఎంఏ డ్రగ్ కేసులో తవ్వేకొద్దీ కొత్త విషయాలు బయటకొస్తుండగా, తాజాగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని ప్రముఖ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లు పోలీసుల చేతికి చిక్కాయి.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఢిల్లీ నుంచి విజయవాడకు ఎండీఎంఏ డ్రగ్‌ను తీసుకొచ్చిన కేసులో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన 50 మంది విద్యార్థుల పేర్లు బయటకొస్తున్నాయి. ఈ కేసులో మొత్తం ఐదుగురిని టాస్క్‌ఫోర్స్, పటమట పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, నిందితుల సెల్‌ఫోన్లను విశ్లేషించగా, విద్యార్థుల జాతకాలు బయటపడ్డాయి. ఈ విద్యార్థులంతా వివిధ కళాశాలల్లో చదువుతున్నట్టు గుర్తించారు. ఇప్పుడు వారందరినీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిపించాలని నిర్ణయించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులనూ పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలని భావిస్తున్నారు.

ఆ ముగ్గురే..

ఢిల్లీ నుంచి కొరియర్ ద్వారా హైదరాబాద్‌కు ఈ డ్రగ్‌ను రప్పించుకుని, అక్కడి నుంచి నగరానికి తీసుకొస్తున్న తిరుమలశెట్టి జీవన్‌కుమార్, బొంతు నితీష్‌కుమార్, తూలిమెల్లి తరుణ్‌ప్రసాద్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారికి ఢిల్లీలోని నోయిడాకు చెందిన రింకీ ఈ సరుకును పార్శిల్ చేస్తున్నాడని నిర్ధారణైంది. ఈ ముగ్గురు నిందితుల్లో జీవన్‌కుమార్ ఎండీఎంఏను రప్పించడంలో కీలకంగా వ్యవహరించాడు. పామర్రుకు మిగతా 6లో..

ఎమర్జెన్సీ రోజులు ప్రజాస్వామ్యానికి అపహాస్యం
• కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ
8
రవాణారంగానికి పూర్వ వైభవం
• డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

అవగాహనతో అనర్థాలను అధిగమిద్దాం

అంతర్జాతీయ గంజాయి, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, నషాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రదర్శనలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో మానవహారంగా ఏర్పడ్డారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య, కలెక్టర్ డి.కె.బాలాజీ, ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రసంగించారు. యువత వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

6



6 ఆర్‌వోబీల నిర్మాణానికి రూ.350 కోట్లు

- నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
- మచిలీపట్నం, గుడివాడ, గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో నిర్మాణం
- మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం, జూన్26 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఆరు రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ)ల నిర్మాణానికి రూ.350 కోట్లు మంజూరైనట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మచిలీపట్నంలోని చిలకలపూడి లెవల్ క్రాస్ వద్ద రూ.64.31 కోట్లతో ఆర్‌వోబీ నిర్మించనున్నట్టు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు లెవల్‌క్రాస్ గేటు నెంబరు 12 వద్ద రూ.59.34 కోట్లతో, గన్నవరం నియోజకవర్గం నిడమానూరులో ఎల్‌సీ నెంబరు 14 వద్ద రూ.64.9 కోట్లతో, ఉంగుటూరు మండలం పొట్టిపాడు ఎల్‌సీ వద్ద రూ.56.87 కోట్లతో ఆర్‌వోబీల నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. అలాగే పెనమలూరు నియోజకవర్గం ఉప్పులూరు ఎల్‌సీ నెంబరు 20 వద్ద రూ.64.41కోట్లతో, బాపులపాడు మండలం వేలేరు వద్ద రూ.52.45 కోట్లతో ఆర్‌వోబీల నిర్మాణానికి రైల్వేశాఖ అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. వీటితో పాటు మచిలీపట్నం మెడికల్ కళాశాల వద్ద, మచిలీపట్నంలోని బందరు కోట, గిలకలదిండి వెళ్లే రోడ్డు వద్ద, పెడనలో 32వ గేటు వద్ద, రామవరప్పాడు గేట్ నెంబరు 9 వద్ద, గూడవల్లి గేటు నెంబరు 16 వద్ద, గుడివాడ పట్టణంలో కేటీఆర్ కళాశాల సమీపంలోని గేట్ నెంబరు 51 వద్ద, ఆర్‌వోబీల నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. వీటికి కూడా త్వరలో అనుమతులు వస్తాయని ఎంపీ పేర్కొన్నారు. ఆర్‌వోబీల నిర్మాణానికి నిధుల విడుదలకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపారు.


తోట్లవల్లూరు కనకదుర్గమ్మ కాలనీ వద్ద ప్రయాణికుడిని దింపి చొక్కా పట్టుకున్న ఆర్టీసీ మహిళా కండక్టర్

- టికెట్‌కు సరిపడా చిల్లర ఇవ్వలేదని గొడవ
- బూతులు తిట్టడంతో కొట్టానంటున్న మహిళా కండక్టర్
- తిట్టలేదంటున్న బాధిత ప్రయాణికుడు
- తోట్లవల్లూరు శివారులో ఘటన

ఆర్టీసీ ప్రయాణికుడికి మహిళా కండక్టర్ చెంపదెబ్బ

తోట్లవల్లూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : టికెట్‌కు సరిపడ చిల్లర ఇవ్వలేదన్న కారణంతో ప్రయాణికుడిపై ఆర్టీసీ మహిళా కండక్టర్ దాడి చేసిన ఘటన గురువారం తోట్లవల్లూరులో జరిగింది. తోట్లవల్లూరు లైన్ బజారుకు చెందిన పెద్దిబోయిన మల్లికార్జునరావు ఉయ్యూరు వెళ్లేందుకు తోట్లవల్లూరు సెంటర్‌లో 209 నెంబరు గల ఆర్టీసీ బస్సు ఎక్కాడు. టికెట్ కోసం రూ.200 నోట్ ఇవ్వటంతో మల్లికార్జునరావుని సరిపడా చిల్లర ఇవ్వమని మహిళా కండక్టర్ అడిగారు. నా వద్ద చిల్లర లేదని చెప్పటంతో కండక్టర్ తోట్లవల్లూరు శివారు కనకదుర్గమ్మ కాలనీ వద్ద బస్సు ఆపేసి ప్రయాణికుడిని కిందకి దింపేశారు. తనను ఎందుకు దింపుతావని మల్లికార్జునరావు ప్రశ్నించాడు. దీంతో కండక్టర్ ఒక్కసారిగా కోపంతో మల్లికార్జునరావు చొక్కా పట్టుకుని చెంపపై కొట్టటంతో డ్రైవర్, స్థానికులు ఇద్దరు వచ్చారు. ఏం జరిగిందని వారు అడగ్గా ఇతను తనను బూతులు తిట్టాడని కండక్టర్ అనటంతో, తాను తిట్టలేదని ప్రయాణికుడు బదులివ్వటంతో తిట్టలేదంటే మళ్లీ కొడతానని హెచ్చరించటం జరిగింది. వదిలేయమని స్థానికులు కోరటంతో కండక్టర్ ప్రయాణికుడి చొక్కా వదిలిపెట్టింది. మార్గమధ్యలోనే మల్లికార్జునరావుని వదిలేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఈ కండక్టర్ పేరు అరుణకుమారిగా తెలుస్తోంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఉయ్యూరు డిపోకు చెందిన ఈ కండక్టర్ ప్రయాణికుల పట్ల ఎప్పుడు దురుసుగానే ప్రవర్తిస్తుంటారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

సంస్కరణలకు శ్రీకారం

పంచాయతీరాజ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్ణయం

- డీఎల్‌డీవో పోస్టులకు డీడీవోగా పేరు మార్పు
- వీరి పరిధిలోకి డీఎల్‌పీవో, ఎంపీడీవో, ఏపీడీల చేరిక
- త్వరలో నూతన కార్యాలయాలు, ఫర్నిచర్ ఏర్పాటు
- జెడ్పీ సీఈవో, డీపీవో, డ్వామా పీడీలకు తగ్గనున్న బాధ్యతలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగంలో పరిపాలనాపరమైన అంశాల్లో సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పరిపాలన సౌలభ్యం కోసం జీవో ఎంఎస్ నెంబరు 58ను జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పంచాయతీరాజ్ విభాగంలో డివిజన్ స్థాయి కార్యాలయాలను, అక్కడ పనిచేసే అధికారులు, సిబ్బందిని ఒకే గొడుగు కిందకు తీసుకురానుంది. ఒకే చోట కార్యాలయాలను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్‌కు ప్రభుత్వం సూచించింది. దీంతో డీడీవో కార్యాలయాల ఏర్పాటుపై దృష్టి సారించారు. అనువైన భవనాలను అన్వేషిస్తున్నారు. వాటిలో ఫర్నిచర్ తదితర ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.


డీపీవో కార్యాలయం

-ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం

6

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో జూలై 7, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758462001937	కేశవపల్లి అభినవ్
758462001958	కేశవపల్లి అభినవ్
758462002318	కేశవపల్లి అభినవ్
758462002407	కేశవపల్లి అభినవ్
758462002181	దర్శి శామ్యూల్
శాఖ పేరు: అమలాపురం	
044162010261	గుడివల్లి నాగేంద్ర
శాఖ పేరు: కడప	
067462014451	ప్రదీప్ వి
067462014433	ఆర్‌వి శేషాంజనేయ కుమార్
శాఖ పేరు: దర్శి	
782962000447	వీరంరెడ్డి మల్లిఖార్జునరెడ్డి
శాఖ పేరు: ధర్మవరం	
103462015817	సి. జయరాం
103462015642	సి. జయరాం
శాఖ పేరు: డోన్	
794962000373	రాగిమాను కమలాకర్
శాఖ పేరు: గుంటూరు	
630762031704	కన్నా బాల రవితేజ
630757016619	త్రివేణి ఎస్.
శాఖ పేరు: గుంటూరు - పొన్నూరు రోడ్	
532357000004	ముష్తాక్ జమీల్
శాఖ పేరు: హిందూపూర్	
067262006662	జి. అశోక్ కుమార్
067262006427	మహ్మద్ ఇమ్రాన్
శాఖ పేరు: జల్లకల్లు	
307462001017	జిరవల్లి వెంకటరెడ్డి
శాఖ పేరు: కదిరి	

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
395462003849	వడ్డిరెడ్డి వెంకట రమణారెడ్డి
395462003973	వడ్డిరెడ్డి వెంకట రమణారెడ్డి
శాఖ పేరు: కాకినాడ	
028062008777	బత్తుల రాజ్ ప్రదీప్
శాఖ పేరు: కల్లూరి	
306962000540	[illegible]
శాఖ పేరు: కనిగిరి	
069862018298	షఫీక్ షేక్
069862018504	షఫీక్ షేక్
శాఖ పేరు: కానూరు	
530062000096	ముమ్మడిశెట్టి కుటుంబ శాస్త్రులు
530062000132	ముగడ ఉమా మహేష్
శాఖ పేరు: కర్నూలు	
027962019414	పల్లె మురళీధర్
027962019891	కనుగుల కిరణ్ కుమార్
శాఖ పేరు: నెల్లూరు	
631062023153	బోర ప్రసాద్
631062023415	బోర ప్రసాద్
శాఖ పేరు: నూజివీడు	
198262006478	వెలివెల నాగరాజు
198262006481	వెలివెల నాగరాజు
శాఖ పేరు: పుత్తూరు-ఆంధ్రప్రదేశ్	
200462006675	టి. వినోద్ కుమార్
శాఖ పేరు: రాజమండ్రి	
631557003633	సారిపెల్ల సుందర ఆదిత్య
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000777	చింతపల్లి [illegible]
శాఖ పేరు: తుని	
197962012695	మల్లిడి నరేంద్ర రెడ్డి
శాఖ పేరు: విశాఖపట్నం - మధురవాడ	
240562001601	నాగుల లావణ్య

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: విశాఖపట్నం - కూర్మనపాలెం	
437957000021	పత్సమాయి వెంకట రామరాజు
శాఖ పేరు: విస్సన్నపేట	
460062000020	పెంటి పుల్లారావు
శాఖ పేరు: బెరహంపూర్ - మెడికల్ కాలేజ్ రోడ్	
149757000103	తున్న చరణ్ మండల్
శాఖ పేరు: హైదరాబాద్ - ఇమేజ్ గార్డెన్స్	
720362000624	అట్లూరు కుమారి
శాఖ పేరు: హైదరాబాద్ - రామంతాపూర్	
412262000687	సూరజ్ సయ్యద్
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037231	గోగిరెడ్డి శివశంకర రెడ్డి
శాఖ పేరు: [illegible]	
222262001574	బొడ్డు బాలరాజు
శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
180562004083	ఎ. వెంకట రమణ శాస్త్రి
శాఖ పేరు: పర్లాకిమిడి	
063862008071	మీసాల జ్ఞానేశ్వరరావు
శాఖ పేరు: పూనె - [illegible]	
187862002140	వేలూరి జనార్దన్ రెడ్డి
187862002349	వేలూరి జనార్దన్ రెడ్డి
శాఖ పేరు: షాద్‌నగర్	
379962005776	రవి కుమార్
శాఖ పేరు: షోలింగూర్	
761662002588	సుధాకర్ వి
761662002589	సుధాకర్ వి
761662002590	సుధాకర్ వి
శాఖ పేరు: తిరునల్వేలి జంక్షన్	
613562028207	ఉమ్మిడి అప్పల రాజు

తేది : 27.06.2025
ప్రదేశం: బాపట్ల, గుంటూరు, కాకినాడ, డా. బి.ఆర్ అంబేద్కర్‌కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్‌టిఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, తిరుపతి, విశాఖపట్నం, వై.ఎస్.ఆర్, ఇచ్ఛాపురం, కడప, నెల్లూరు, మహబూబ్‌నగర్, హైదరాబాద్, శ్రీకాకుళం, ప్రకాశం, రంగారెడ్డి, చిత్తూరు, విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రీన్ లైన్, ఘంటసాలవారి వీధి, గాయత్రినగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520008

సర్ఫేసి చట్టం 2002 ప్రకారం ఇ-వేలం అమ్మకం ప్రకటన (FORMAT X)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (ఇప్పటినుండి చట్టం అని పిలువబడును) క్రింద స్థిర/చరాస్తుల అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసు జారీచేస్తూ తెలియచేయునది ఏమనగా కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధీకృత అధికారి గారు స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా సదరు ఆస్తిని అమ్మకం చేయబడును.దిగువ తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" మరియు "పరిహారం చెల్లింపులేని ప్రాతిపదికపై" అనువర్తిలో అన్నివిధాల, చట్టపరమైన బకాయిలు ఇంకా ఏమైనా వాటితో సహా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇక మీదట రూల్స్ అని పిలువబడును) లోని రూల్ నెం.8 & 9 ల ప్రకారం అమ్మకం చేయబడును.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ భోగాది లక్ష్మీ వెంకటేశ్వరరావు, తండ్రి: వెంకట జనపరావు, డి.నెం. 2-5, తలగడదీవి గ్రామం - 521120, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. (టర్మ్ లోన్ అకౌంట్ నెం: 96009422602). మొత్తం బకాయి: తేది 14.02.2025 నాటికి రూ. 2,90,499/- (అక్షరాల రెండు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తేది 14.02.2025 నుండి వడ్డీ.
స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, అవనిగడ్డ సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని, నాగాయలంక మండలం, తలగడదీవి గ్రామం, సమీప డి.నెం.1-92, ఆర్.ఎస్. నెం.535 నందు 726.00 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఇంటి స్థలం. హద్దులు: తూర్పు: వర్రె రత్నరావు గారి స్థలం, దక్షిణం: వర్రె చిన కోటయ్య గారి స్థలం, పడమర: భోగాది వెంకట జనపరావు గారి మిగిలిన స్థలం కొంతవరకు, దక్షిణం వైపుగా 3 అ॥ల వెడల్పు దారి, ఉత్తరం: వర్రె రత్నరావు గారి స్థలం. ఈ హద్దుల మధ్యలోని 726.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఇంటి స్థలం. ఎస్ఆర్ఓ. అవనిగడ్డ రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ దస్తావేజు నెం.2160/2022, తేది.05.03.2022 ప్రకారం భోగాది లక్ష్మీ వెంకటేశ్వరరావు పేరున గలదు. విస్తీర్ణం: తలగడదీవి గ్రామంలో ఆస్తి: 726.00 చ॥గ॥ లేదా 607.023 చ॥మీ॥.

రిజర్వు ధర: రూ. 4,65,000/- ధరావత్తు సొమ్ము: రూ. 46,500/-

ఆసక్తి గల బిడ్డర్లు టైటిల్ డీడ్ మరియు ఇతర అందుబాటులోనున్న డాక్యుమెంట్లను మా మోపిదేవి బ్రాంచ్‌లో చూసుకోవచ్చును. సంప్రదించండి. ఫోన్ నెం. 08671-257117, మొబైల్ నెం. 7893632100.

బ్యాంకుకు తెలిసి ఆస్తికి సంబంధించిన ఏమైనా ఎన్‌కంబ్రెన్స్‌లు (ఇతర సౌకర్యం లేదా సంస్థ కొరకు తనఖా పెట్టిన ఆస్తి)	లేవు
అధీకృత అధికారికి తెలిసిన స్థానిక ప్రభుత్వ బకాయిల వివరములు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥)	సంబంధిత విభాగం వారి ఉత్తర్వుల ప్రకారం
ఇ-వేలం తేది మరియు సమయం	తేది 29-07-2025 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.ల వరకు
వేలం సమయం పొడిగింపు	చివరి 5 నిమిషాల్లో చెల్లుబాటు అయ్యే బిడ్‌పై 5 నిమిషాలు
ఇ-వేలం జరుగు వెబ్‌సైట్	https://sarfaesi.auctiontiger.net
బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది	తేది 28-07-2025, సాయంత్రం 5 గం.ల వరకు
కనీస బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/-
ఆసక్తి గల కొనుగోలుదారు ఆస్తి తనిఖీకు తేది మరియు సమయం	ముందస్తు అనుమతితో బ్యాంకు పనివేళలలో తేది. 25-07-2025 వరకు సా॥ 5.00 గం.లోపు

ఒకవేళ సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ వారికి పైన తెలిపిన ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కొనుగోలు చేయాలని భావిస్తే వారు కూడా పాల్గొనవచ్చు మరియు ఇ-వేలంకు బిడ్ వేయవచ్చును. ధరావత్తు సొమ్మును అకౌంట్ నెం: 96007821585, ఐఎఫ్ఎస్ కోడ్: COAS0000001. బ్యాంక్ పేరు: కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ బ్రాంచ్, కృష్ణా జిల్లా వారికి జమచేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేయుటకు, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం కొరకు సంప్రదించండి: https://sarfaesi.auctiontiger.net, బి-704, వాల్ స్ట్రీట్-II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006 లేదా శ్రీ. ప్రవీణ్ కుమార్ తేవార్, సెల్: 9722778828, డి: 079-68136842/6837/6875, ఇ-మెయిల్ ఐడి: Praveen.thevar@auctiontiger.net లేదా Support@auctiontiger.net మరియు ఆస్తికు సంబంధించిన వివరములకు చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్: 70930 53666/9003449918.

తేది: 25.06.2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్



ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పిస్తున్న భక్తులు

కనకదుర్గమ్మకు ఆషాఢం సారె సమర్పణ

ఇంద్రకీలాద్రి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను ఇంటి ఆడపడుచుగా భావించి ఆషాఢమాసం సందర్భంగా భక్తులు ఆషాఢసారె సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా గురువారం పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి మహామండపం 6వ అంతస్తులో సారె సంభారాలను అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేసి, సామూహిక ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మాట్లాడుతూ, ఆషాఢమాస సారె సమర్పణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, మహిళలు పెద్ద సంఖ్యలో సారె సమర్పిస్తున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి సారె సమర్పణకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జులై 8, 9, 10 మూడురోజుల పాటు శాకంబరీ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఈవో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

దుర్గమ్మకు హోంమంత్రి ఆషాఢ సారె

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు గురువారం హోంమంత్రి వంగలపూడి అనిత ఆషాఢ సారె సమర్పించారు. ఈవో శీనానాయక్, అర్చకులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారికి సారె సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఈవో, అర్చకులు లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.



దుర్గగుడిలో వారాహి నవరాత్రులు

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ సన్నిధిలో గురువారం వారాహి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి ప్రారంభమైన నవరాత్రులు జూలై 4వ తేదీవరకు కొనసాగుతాయి. తొమ్మిది రోజులు పాటు జరిగే గుప్త నవరాత్రుల ప్రారంభ పూజలో ఈవో శీనానాయక్ దంపతులు పాల్గొన్నారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, రుత్విక్ వరుణ, పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, అంకురార్పణ కార్యక్రమాలు జరిగాయి. ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వారాహి నవరాత్రులు ప్రారంభిస్తున్న ఈవో



ఏఎంసీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న రేగళ్ల లక్ష్మి అనిత

కూటమి ప్రభుత్వంలో
మార్కెట్ యార్డులకు మహర్దశ

» తిరువూరు ఏఎంసీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

తిరువూరు/గంపలగూడెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో మార్కెట్ యార్డులకు మహర్ధశ పట్టనుందని, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. పంజాబ్ రాష్ట్రంలో మార్కెట్ యార్డుల ద్వారా సిమెంట్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఈ విధానం రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టాలనే యోచన చేస్తున్నారని ఎంపీ చెప్పారు. గురువారం మండలంలోని లక్ష్మీపురంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో తిరువూరు ఏఎంసీ చైర్మన్‌గా రేగళ్ల లక్ష్మీఅనిత, పలువురు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, మార్కెట్ యార్డును పురోగతిలో నడిపించాలని పాలకవర్గానికి ఆయన సూచించారు. మరో రెండునెలల్లో గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరు బ్రిడ్జి నిర్మాణానికి అంకురార్పణ జరగబోతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి నిరుద్యోగ భృతి మంత్రి లోకేశ్ ఇవ్వనున్నట్టు తెలిపారు. వచ్చే నాలుగునెలల్లో తిరువూరు, నందిగామ నియోజకర్గాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తారన్నారు. తిరువూరులో టీడీపీకి పూర్వ వైభవం రావటానికి కారణం పార్టీ కార్యకర్తలు, నాయకులే కారణం అని, రాజకీయ జీవితం మొదలయ్యింది తిరువూరులోనే అని, అందుకే ఈ ప్రాంతమంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారన్నారు. సభలో ఎన్టీఆర్‌జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఆర్గానిక్ ప్రొడక్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, ఎన్టీఆర్‌జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, మాదిగ కార్పొరేషన్ డెరెక్టర్ వాసం మునియ్య, మాజీ చైర్మన్లు తాళ్లూరి రామారావు, సీతారామప్రసాద్, గంపలగూడెం టీడీపీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు ప్రసంగించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బండి రామకృష్ణ

పవన్‌పై పేర్నినాని విమర్శలు అర్ధరహితం

మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శిస్తూ చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమని డీసీఎంఎస్ అధ్యక్షుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ ధ్వజమెత్తారు. గురువారం మచిలీపట్నం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అహంభావంతో ప్రజాసమస్యలను పట్టించుకోకపోవడం వల్లే 11 సీట్లకు పరిమితమయ్యారన్నారు. పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రామ సీమల్లో రోడ్లు అభివృద్ధి చెందాయన్నారు. వైసీపీహయాంలో జరిగిన అక్రమాలు అందరికీ తెలుసన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ మహేష్ గుప్త

ఎల్‌ఎస్‌సీఎస్‌తో సురక్షిత సిజేరియన్

» డాక్టర్ మహేష్ గుప్త

గన్నవరం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన ఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రసూతి, గైనకాలజీ విభాగం, విజయవాడ ప్రసూతి, గైనకాలజీ సొసైటీ(వివోజీఎస్) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సిజేరియన్ శస్త్ర చికిత్సలపై గురువారం శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యుడు డాక్టర్ మహేష్ గుప్త జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ సెక్షన్ (ఎల్‌ఎస్‌సీఎస్)తో సులువైన పద్ధతిలో, రక్తస్రావం తక్కువ అయ్యేలా చేయవచ్చున్నారు. శస్త్ర చికిత్స తరువాత నొప్పి కూడా ఉండదన్నారు. తర్వాతి ప్రసవాలలో సాధారణ డెలివరికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఎల్‌ఎస్‌పీఎస్ సురక్షితమైన సిజేరియన్ పద్ధతి అని, దీనిపై వైద్యులకు, పీజీలకు అవగాహన అవసరమన్నారు. కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ పి.సుధా, అధ్యక్షురాలు డాక్టర్ ఎం.త్రిపుర సుందరి తదితరులు పాల్గొన్నారు.



సరళకుమారిని సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

ఇంటర్ విద్యాశాఖ అధికారిణికి సత్కారం

మైలవరం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వేములూరి వెంకటరత్నం జూనియర్ ప్రభుత్వకళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సొంగా సరళకుమారిని ప్రభుత్వం కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారిణిగా నియమించింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, సిబ్బంది గురువారం సరళకుమారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, వేదికపై కొనకళ్ల, ఎస్పీ గంగాధర్, కలెక్టర్ బాలాజీ తదితరులు

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

» మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ గంజాయి, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం, నషాముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోర్టు సెంటర్ నుంచి జిల్లా పరిషత్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, కలెక్టర్ డీకే బాలాజీ ప్రారంభించారు. ర్యాలీలో ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, డీఆర్వో చంద్రశేఖరరావు, మోటమర్రి బాబాప్రసాద్, ఎక్సైజ్ అధికారులు, రెడ్‌క్రాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కళాశాల విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, గంజాయి క్రయ, విక్రయాలపై ఎక్సైజ్, పోలీసు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ, యువత అలవాట్ల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. డీఐజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, గంజాయి వాడకం వల్ల అనర్ధాలపై కళాశాలలు, విద్యాసంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ, గంజాయి మత్తులో యువత నిర్వీర్యమైపోతుందని, కౌన్సెలింగ్ ద్వారా వారిని సన్మార్గం వైపు మరల్చాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.



యోగాంధ్ర విజయవంతంపై కలెక్టర్‌కు అభినందన

మచిలీపట్నం టౌన్ : జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ బాలాజీని మంత్రి రవీంద్ర అభినందించారు. జిల్లాలో యోగా కార్యక్రమాలు ప్రజలను చైతన్యపరిచాయన్నారు. నాగాయలంకలో నిర్వహించిన జలయోగ కార్యక్రమానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు దక్కిందన్నారు. కూచిపూడిలో యోగసాధకుల కార్యక్రమానికి అంతర్జాతీయ అవార్డు, విశాఖలో యోగ కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరికి గిన్నిస్ రికార్డులు దక్కాయన్నారు.

ప్రయోగాత్మకంగా మ్యాజిక్ డ్రెయిన్

» ఉపాధి డైరెక్టర్‌తో కలిసి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే తాతయ్య



డ్రెయిన్ల వివరాలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న ఉపాధి డైరెక్టర్ షణ్ముఖ్

నందిగామ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఎక్కడా లేని విధంగా మండలంలోని సోమవరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని మ్యాజిక్ డ్రెయిన్‌లు నిర్మించటం అభినందనీయమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లాలోని పీడీలతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిమెంట్ డ్రెయిన్ల నిర్మాణానికి రూ. లక్షల వ్యయం అవుతుందన్నారు. మ్యాజిక్ డ్రెయిన్ మూడు దశల్లో 100 మీటర్లకు రూ.90 వేల నుంచి రూ. లక్ష వరకు ఖర్చవుతుందని, అంతే కాకుండా ప్రతి 50 మీటర్లకు ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామంలో 1000 మీటర్ల మేర మ్యాజిక్ డ్రెన్‌లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. నీటి నిల్వ ఉండదని, దుర్వాసన కూడా రాదని చెప్పారు. ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదన చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముక్, అడిషనల్ కమిషనర్ శివప్రసాద్, జాయింట్ కమిషనర్ సునీత, చీఫ్ కంట్రోల్ ఆఫీసర్ గోపీచంద్, డ్వామా పీడీ రాము, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో శరత్ బాబు, నాయకులు గురుప్రసాద్, పీడీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి : జేసీ

బెంజ్‌సర్కిల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఎన్‌హెచ్-165జి విస్తరణ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. విజయవాడరూరల్ రాయనపాడు,పైడూరుపాడు, జక్కంపూడి గ్రామాల్లో సేకరించిన ప్రభుత్వ భూములకు సంబంధించి ఎలివేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జేసీ వెంట రూరల్ తహసీల్దార్ బి.సుగుణ, అధికారులు పాల్గొన్నారు.



మ్యాప్ పరిశీలిస్తున్న జేసీ

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోండి

» మంత్రి పయ్యావులకు ఉద్యోగుల సంఘం నేతల వినతి



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఔట్‌సోర్సింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు

కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : సెర్ప్, మెప్మా ఉద్యోగుల మాదిరిగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్‌ను గురువారం ఆయన కార్యాలయంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సుమన్, ఇ.మధుబాబు, పసుపులేటి శివ సైదారావులు కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా మంత్రి వర్గ ఉపసంఘం నియమించినందుకు కూటమి ప్రభుత్వానికి ఏపీ జేఏసీ అమరావతి పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గతంలో ప్రైవేట్ ఏజెన్సీల వలన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అనేక విధాలుగా నష్టపోయారని, జీతాలు కూడా సక్రమంగా చెల్లించకపోవడమే కాకుండా ఉద్యోగులు దాచుకొన్న డబ్బులు కూడా ఏజెన్సీలు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను సీఎఫ్‌ఎంఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ వారికి, వారి కుటుంబానికి అందాల్సిన సంక్షేమ పథకాలన్నీ రద్దు పరిచారని తెలిపారు. దీనివలన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. అంగన్వాడీ వర్కర్స్, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఆశా వర్కర్లు తదితరులకు ప్రభుత్వం సర్వీసు రూల్‌ను ఏర్పాటు చేసిన విధంగానే, ప్రభుత్వ శాఖల్లో ఫుల్‌టైం పనిచేసే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మసెట్టి నాగేశ్వరరావు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్వీ రాజేష్, ఆర్‌డబ్ల్యుఎస్ అధ్యక్షుడు ఎ.కుమార్‌రెడ్డి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రామ్‌భద్ర, సచివాలయం ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ కోరల్లో
నేడు ప్రజాస్వామ్యం

» మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు



మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : అప్రకటిత ఎమర్జెన్సీ కోరల్లో నేడు భారతదేశం ఉందని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. మహాత్మా జ్యోతీరావుపూలే విజ్ఞాన కేంద్రంలో గురువారం 'ఎమర్జెన్సీ నాడు - నేడు' అంశంపై జరిగిన సదస్సులో లక్ష్మణరావు మాట్లాడారు. 50 ఏళ్ల క్రితం దేశంలో విధించిన ఎమర్జెన్సీ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలకు అద్దంపట్టిందన్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఎమర్జెన్సీ కాలం నాటి నిరంకుశ విధానాలు కనబడుతున్నాయన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ, మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండతో ప్రజల మధ్య తెగలపేరుతో చిచ్చుపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.సుబ్రహ్మణ్యం, కొడాలిశర్మ, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ నాయకుడు జి.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్.. కో'స్టడీ'

(5వ పేజీ తరువాయి)

చెందిన మనోహర్ అనే యువకుడు ఈ ఎండీఎంఏ రుచిని తనకు చూపించినట్టు జీవన్‌కుమార్ అంగీకరించాడు. దీంతో మనోహర్‌తో పాటు మరో నిందితుడిని కొద్దిరోజుల క్రితం పటమట పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థులే టార్గెట్‌గా..

విద్యార్థులే టార్గెట్‌గా జీవన్‌కుమార్ ఎండీఎంఏ డ్రగ్‌ను విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. తొలివిడతలో అరెస్టైన ముగ్గురు నిందితుల్లో తరుణ్‌ప్రసాద్ పెనమలూరు మండలం గంగూరులో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. ఈ ముగ్గురు నిందితుల సెల్‌ఫోన్లను పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో విశ్లేషించారు. వారి సీడీఆర్ (కాల్ డేటా రికార్డు)ను పరిశీలించారు. ఈ ముగ్గురికి తరచూ 50 నెంబర్ల నుంచి ఫోన్లు రావడం, వెళ్లడం జరిగినట్టు గుర్తించారు. ఈ 50 నెంబర్లు ఎవరి పేర్ల మీద ఉన్నాయో పోలీసులు కూపీ లాగారు. వారంతా వివిధ కళాశాల్లో చదువుతున్నారని తేలింది. అందులో కొంత మంది ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో, మరికొంత మంది ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో చదువుతున్నట్టు గుర్తించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ జాబితాను సిద్ధం చేశారు. దీన్ని పోలీసు ఉన్నతాధికారుల ముందు పెట్టినట్టు తెలిసింది. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని నిర్ణయించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పంపి కౌన్సెలింగ్ చేయాలని భావిస్తున్నారు. ఈ విద్యార్థులంతా ఏడాదిగా ఈ ముగ్గురు నిందితులతో సంభాషిస్తున్నట్టు సమాచారం. ఇలా ఎండీఎంఏను తీసుకున్న వారిలో గుంటూరు జిల్లాకు చెందిన విద్యాసంస్థల్లోని విద్యార్థులు కూడా ఉన్నారు. తల్లిదండ్రులు ఇచ్చే రూ.100, రూ.200తో ఈ ఎండీఎంఏ కొంటున్నట్టు పోలీసులు గుర్తించారు. కాగా, ఆ విద్యార్థులంతా ఏయే కళాశాలల్లో చదువుతున్నారో తెలుసుకుని వాటి యాజమాన్యాలకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది.

పంచాయతీరాజ్‌లో సంస్కరణలకు శ్రీకారం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: జిల్లాలో రెవెన్యూ డివిజన్‌ల మాదిరిగానే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగానికి డివిజన్‌లను గతంలో ఏర్పాటు చేశారు. ఈ డివిజన్‌లకు జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ ఎంపీడీవోలను డిస్టిక్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)లుగా నియమించారు. డీఎల్‌డీవో కార్యాలయాలను కూడా ఏర్పాటు చేసినా, అక్కడ పనిచేసేందుకు తగినంత మంది సిబ్బందిని ఇవ్వకపోవడంతో డీఎల్‌డీవోలు అలంకారప్రాయంగా మారారు. సచివాలయాలను పర్యవేక్షించే బాధ్యతలకే ఇప్పటివరకు పరిమితమయ్యారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో వారి అధికారాలను విస్తృతం చేసింది. డిస్టిక్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)లుగా ఉన్న అధికారుల పేర్లను డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులు(డీడీవో)గా మార్పు చేసింది. ఎంపీడీవోలతో పాటు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా విభాగాల్లో డివిజన్ స్థాయిలో పరిపాలనా అంశాలను పర్యవేక్షించే పూర్తి స్థాయి బాధ్యతలను వీరికి అప్పగించింది. డీడీవోలు తమ పరిధిలోని మండలాల్లో నెలలో కనీసంగా 20 రోజుల పాటు పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించి కలెక్టర్‌కు నివేదికలు సమర్పించాలి. తమ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సెలవుల మంజూరు, ఇతరత్రా పరిపాలనాపరమైన అంశాలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ఎంపీడీవోలు, ఇతర సిబ్బంది టూర్‌లకు వెళితే వారికి టీఏలు మంజూరు చేసేందుకు కౌంటర్ సంతకం డీడీవోలు చేయాలి. పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది అక్రమాలకు పాల్పడితే వారిపై సీసీఏ నిబంధనల ప్రకారం విచారణలు చేసి, నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించాలి. డీడీవోలు ఆరు నెలలకు ఒకసారి తమ పరిధిలో ఉన్న మండల పరిషత్ కార్యాలయాలను తనిఖీ చేయాలి. ఆడిట్ అభ్యంతరాలు, సర్‌చార్జీలు, తదితరాలను పర్యవేక్షించాలి. ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైతే, విచారణ చేసి కలెక్టర్, జెడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారులకు నివేదికలు సమర్పించాలి.

నెలకు మూడు పంచాయతీల్లో పర్యటన

డీడీవోలు తమ పరిధిలో పనిచేసే డీఎల్‌పీవోల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలి. నెలలో కనీసంగా మూడు పంచాయతీలను తనిఖీ చేయాలి. పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగితే డీడీవోలే విచారణ చేయాలి. ఇంటిపన్నుల వసూలును కూడా వేగంగా జరిగేలా చూడాలి. పారిశుధ్య నిర్వహణ, వేసవిలో తాగునీటి సరఫరా, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ వంటి పనులను డీడీవోలు చూసుకోవాలి. డీఎల్‌పీవో పోస్టులు ఖాళీగా ఉంటే ఆ బాధ్యతలను కూడా డీడీవోలే నిర్వర్తించాలి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ తాగునీటి సరఫరా, ఇతర విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు తరచూ ఆయా విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాలను డీడీవోలు నిర్వహించాలి.

డ్వామా పీడీ, డీపీవో అధికారాల్లో కోత!

ఇప్పటి వరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగంలో పరిపాలనా పరమైన అంశాలను పంచాయతీ అధికారి(డీపీవో) పర్యవేక్షించేవారు. డీఎల్‌పీవోలు డీపీవో పర్యవేక్షణలోనే ఉండేవారు. జిల్లా పరిషత్ సీఈవో పరిధిలో ఎంపీడీవోలు పనిచేసేవారు. డ్వామా విభాగంలో ఏపీడీలంతా డ్వామా పీడీ పర్యవేక్షణలో ఉండేవారు. ప్రస్తుతం డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, డ్వామాలో పనిచేసే ఏపీడీలను డీడీవోల పరిధిలోకి తీసుకురావడంతో డీపీవో, జెడ్పీ సీఈవో, డ్వామా పీడీ అధికారాలు కొంతమేర తగ్గనున్నాయి. డీడీవోలు ఇచ్చిన నివేదికలు డీపీవో, జెడ్పీ సీఈవో, డ్వామాపీడీల ద్వారా కలెక్టర్‌కు చేరనున్నాయి.

డీడీవో కార్యాలయాల ఏర్పాటుపై దృష్టి

ప్రభుత్వ ఆదేశాల మేరకు డీడీవో కార్యాలయాల ఏర్పాటుపై జిల్లా అధికారులు దృష్టి సారించారు. మచిలీపట్నంలోని డీడీవో కార్యాలయం జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో అద్దె భవనంలో ఉంది. గుడివాడ డీడీవో కార్యాలయం మండల పరిషత్ కార్యాలయంలో ఒకటి రెండు గదుల్లో నడుస్తోంది. డీడీవో కార్యాలయంలోనే డీఎల్‌పీవో, ఏపీడీ కార్యాలయాలు ఏర్పాటు చేయనుండటంతో డీడీవో కార్యాలయాలను మార్చే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇక్కడే వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బంది, అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహించేందుకు అవసరమైన గదులు, విశాలమైన స్థలం ఉన్న కార్యాలయాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉంటే వాటికి మరమ్మతులు, సరిపడినంత ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారు.

విత్తన కష్టం!

(5వ పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనైనా రైస్‌మిల్లరు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చే ఈ రకాన్ని సాగు చేసేందుకే రైతు ఇష్టపడుతున్నాడు. ఇతర రకాలను సైతం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మిల్లర్లు ఎక్కువగా 1061 రకాన్ని కొనుగోలు చేసేందుకు ఇష్టపడతారు. 1318 రకం దిగుబడి ఎక్కువగా వస్తుందనీ, ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని అధికారులు మిల్లర్లతో సమావేశమై చెప్పినప్పటికీ రైతాంగం ఎక్కువగా 1061 సాగుకే మొగ్గుచూపుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఆయా ప్రాంతాలకు అనుగుణంగా, నీటి లభ్యత, నేలస్వభావం తదితర కారణాలతో ప్రత్యేకంగా ఒకేరకాన్ని సాగు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు ఆయా రకాల విత్తనాలను సరఫరా చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 535

గన్నవరంలో గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన నేడు

గన్నవరం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): గన్నవరం ప్రధాన సెంటర్‌లో తొలగించిన గాంధీజీ, ఎన్టీఆర్ విగ్రహాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనున్నారు. రూ.20లక్షలు విలువ చేసే గాంధీజీ క్యాంస్య విగ్రహం, రూ.10లక్షలు విలువ చేసే ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూటమి నేతలతో కలసి శంకుస్థాపన చేయనున్నారు. మాజీ ప్రధానుల మూడు విగ్రహాలను తొలగించారు. వాటినీ ఇదే మార్గంలో డివైడర్ మధ్యలో ప్రతిష్ఠించనున్నారు.

డ్రగ్స్ రహిత రాష్ట్రాన్ని నిర్మిద్దాం

• మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలు



గన్నవరంలో ర్యాలీ చేస్తున్న జడ్జి అరుణశ్రీ, న్యాయవాదులు

గన్నవరం/హనుమాన్‌జంక్షన్/ఉయ్యూరు/కంకిపాడు/ఉంగుటూరు/ప్రసాదంపాడు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత రాష్ట్రాన్ని నిర్మిద్దామని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం గన్నవరంలో నిర్వహించిన ర్యాలీలో గన్నవరం ప్రిన్సిపల్ సివిల్ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ ఎస్.అరుణశ్రీ, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. గన్నవరంలో సాయంత్రం అధికారులు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ చలసాని శ్రీనివాస్, తహసీల్దారు కేవీ శివయ్య, ఎంపీడీవో టి.స్వర్ణలత, సీఐ బీవీ శివప్రసాద్, టీడీపీ నాయకులు దొంతు చిన్న, గూడపాటి తులసీమోహన్, బోడపాటి రవి, మేడేపల్లి రమాదేవి పాల్గొన్నారు.

జంక్షన్‌లో..

ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాపులపాడు జడ్పీ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నూజివీడు రోడ్డు తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. హైస్కూల్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో త్రినాథ తిరుమల రావు, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ కమల, రెవెన్యూ, మండల పరిషత్, సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పెనమలూరులో..

వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

పెనమలూరు: డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కళాశాల నుంచి తాడిగడప సెంటరు వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, తహసీల్దారు గోపాలకృష్ణ, ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఉయ్యూరులో..

పట్టణం, మండల పరిధి గ్రామాల్లో విద్యార్థులు, అధికారులు ర్యాలీలు నిర్వహించారు. వీరమ్మ ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఉయ్యూరు కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎస్సై విశ్వనాథ్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంఈవో సుధారాణి, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కలవపాములలో శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో రూరల్ ఎస్సై కె. సురేశ్‌బాబు పాల్గొన్నారు.

కంకిపాడులో.

కంకిపాడులో మాదక ద్రవ్యాలపై నిర్వహించిన అవగాహన ర్యాలీల్లో తహసీల్దార్ భవన్నారాయణ, సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు సందీప్, తాతాచార్యులు, ఏఎస్సై అనీల్ పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరులో ఎస్సై యు.గోవిందు ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. జడ్పీహైస్కూల్‌నుంచి ప్రారంభమైన ర్యాలీ ఉంగుటూరు సెంటర్(నాలుగురోడ్లకూడలి)వరకు సాగింది. అక్కడ మానవహారం నిర్వహించాక ఎస్సై ప్రతిజ్ఞచేయించారు. ఎంపీడీవో ఇ.సత్యకుమార్, తహసీల్దార్ విమలకుమారి, ఆర్ఐ.బి.సూర్యకాంతి, ఎంఈవో జె.సాంబశివరావు, సూపరింటెండెంట్ జేవీఎస్ఆర్‌కే ప్రసాద్, డీఆర్డీఏ ఏపీఎం ఎస్.భూపతి, పీఆర్ ఏ ఈ జి.శ్రీనివాస్, హెచ్ఎం అనిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎల్.దుర్గాదేవి పాల్గొన్నారు.



జంక్షన్‌లో ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో..

ఉషారామా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో..

తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ జాతీయరహదారి మీదుగా పొట్టిపాడు వరకు సాగింది. ర్యాలీని ప్రిన్సిపాల్ జీవీఎస్ఆర్‌కే ప్రసాద్ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రామవరప్పాడు, ప్రసాదంపాడులో..

విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడులో టీడీపీ నాయకులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు గొడ్డళ్ల చినరామారావు, పార్టీ నాయకులు సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, బొప్పన హరికృష్ణ, నెక్కంటి శ్రీదేవి, అద్దేపల్లి సాంబశివరావు, గూడవల్లి నరసింహారావు, రవి, సాయి రామరాజు పాల్గొన్నారు.



ఉంగుటూరు సెంటర్లో విద్యార్థుల మానవహారం



రామవరప్పాడులో ..

వృద్ధులకు రేషన్ పంపిణీ ప్రారంభం



వృద్ధులకు ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

కంకిపాడు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాలతో గురువారం నుంచి వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటింటికీ రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. రేషన్ డీలర్లతో పాటు, కూటమి నాయకులు రేషన్ పంపిణీ చేస్తున్నారు. చిట్టూరి నాగేశ్వరరావు, కొండా నాగేశ్వరరావు, బోయిన నాగరాజు, దివి రోహిణి కుమార్, తెన్నేరులో టీడీపీ నాయకులు యార్లగడ్డ రాజా, ఉద్దండి కుటుంబరావు, నాని, సత్యనారాయణ, ఈడుపుగల్లులో సర్పంచ్ పందిపాటి ఇందిర, షేక్ షకార్, సుధాకర్, మద్దూరులో యనమదల మదన్, తీట్ల మధు, పండు, నాని, పునాదిపాడులో కరుణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా బాలాజీ నాయక్



బాలాజీ నాయక్

ఉయ్యూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఉయ్యూరుకు చెందిన మాలావతు బాలాజీ నాయక్ నియమితులయ్యారు. ఆయనకు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణావతు భుజంగనాయక్ నియామకపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రేమల్లె నవభరత్, అందుకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లు కృష్ణ ఏఐసీసీ సభ్యుడు ధనేకుల మురళీమోహన్, సెక్రటరీ మోహన్‌రావుకు బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



ఉయ్యూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ముదునూరుకు చెందిన టీడీపీ నాయకుడు మలినేని రంగప్రసాద్ మాతృమూర్తి మలినేని రాజరాజేశ్వరీదేవి(102) గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, పలువురు టీడీపీ నాయకులు నివాళులర్పించారు. రంగప్రసాద్, కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

రూ.26 కోట్లతో నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి

• ఎమ్మెల్యే బోడె ప్రసాద్



ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులు రూ.26కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. బొల్లపాడులో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించి ఆయన ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అర్జీలు స్వీకరించారు. కాటూరు నుంచి ముదునూరు వరకు ఆర్ అండ్ బీ రోడ్డు మరమ్మతులకు రూ.35లక్షల నిధులు మంజూరయ్యాయని, త్వర్లో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. బొల్లపాడులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, మురుగు కాల్వలు ఏర్పాటుచేస్తామన్నారు. పశువైద్యశాల వద్ద గొర్రెలకు నట్టల నివారణ మందు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్‌తో కలిసి వృద్ధులకు ఇంటివద్దనే రేషన్ బియ్యం అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ టి.సురేశ్‌రెడ్డి, ఎంపీటీసీ టి.గంగారత్నం, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో శేషగిరిరావు, టీడీపీ నాయకులు లక్ష్మారెడ్డి, చిరంజీవి రెడ్డి, శివనాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

రమ్యకృష్ణ లేని లోటు తీర్చలేనిది

• టీడీపీ నాయకుడు యార్లగడ్డ సతీష్



నివాళులర్పిస్తున్న సతీష్, నాయకులు

గన్నవరం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): టీడీపీలో చురుకుగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనే మండవ రమ్యకృష్ణ లేని లోటు పార్టీకి, మహిళా లోకానికి తీరనిలోటని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సోదరుడు సతీష్ అన్నారు. తెలుగు మహిళ ఉంగుటూరు మండలం అధ్యక్షురాలిగా పని చేసిన రమ్యకృష్ణ ప్రథమ వర్ధంతిని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై రౌడీ మూకలు దాడి చేసినప్పుడు సహచర మహిళా నాయకులతో కలిసి రమ్య రౌడీలను ఎదిరించి పోరాడారని సతీష్ గుర్తుచేశారు. ఎన్నికల సమయంలోనూ వెంకట్రావు గెలుపు కోసం ఎంతో కృషి చేశారన్నారు. నాయకులు నరసయ్య, గోపాలకృష్ణ, రవివర్మ, లలిత, సుమతి, బోడపాటి రవి, సూర్య, సొంగ సతీష్, ఝాన్సీ మేడేపల్లి రమ, లక్ష్మి, శ్రీదేవి, శివలీల, రంగారావు పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



జయరాం	-	విజయవాడ
క్యాపిటల్స్ సినిమాస్	-	విజయవాడ
పి.వి.పి సినీపోలిస్	-	విజయవాడ
ఊర్వశి ఐనాక్స్	-	విజయవాడ
ఎల్.ఇ.పి.ఎల్. ఐనాక్స్	-	విజయవాడ
పవర్ వన్ మాల్	-	విజయవాడ
సాయిరామ్	-	విజయవాడ 1టౌన్
స్వర్ణ కాంప్లెక్స్	-	ఇబ్రహీంపట్నం
రవీంద్ర సినిమాస్	-	పాయకాపురం
మిని రేవతి	-	మచిలీపట్నం
వరం సెంట్రల్	-	మచిలీపట్నం
భాస్కర్	-	గుడివాడ
దీపక్ మహల్	-	ఉయ్యూరు
మాగంటి	-	కైకలూరు
శ్రీనివాస మహల్	-	కంచికచెర్ల
నారాయణ	-	మైలవరం
సత్యనారాయణ	-	న్యూజివీడు
వెంకటేశ్వర పిక్ ప్యాలెస్	-	తిరువూరు
లక్ష్మీప్రసన్న	-	నందిగామ
సాగర్ టాకీస్	-	చల్లపల్లి



విజయవాడ	శైలజ	మచిలీపట్నం	సిరి కాంప్లెక్స్
విజయవాడ	స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	గుడివాడ	ABR సినిమాస్
విజయవాడ	ఊర్వశి INOX	గుడ్లవల్లేరు	రామకృష్ణ
ఎంజిరోడ్	లైలా INOX	ముదినేపల్లి	పూర్ణిమ
లబ్బీపేట	పీవిపి సినీపోలీస్	కైకలూరు	జి3 విజయలక్ష్మీ
లబ్బీపేట	పీవిఆర్‌సినిమాస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహల్
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	లక్ష్మీపురం	అంజనాసినీమ్యాక్స్
పటమట	LEPL INOX	మాచికొండ	శ్రీవెంకటేశ్వర
అశోక్‌నగర్	పవర్‌సినీపోలీస్	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్
వన్‌టౌన్	సౌమ్య	నూజివీడు	ద్వారకకాంప్లెక్స్
పాయకాపురం	తారా స్క్రీన్స్	ఇబ్రహీంపట్నం	బాలాజీఐకానియా
గుణదల	రామ్ సినిమాస్	కొండపల్లి	శివకృష్ణ
పోరంకి	వెంకటకృష్ణ	కంచికచర్ల	పీవిఆర్ సినీప్లెక్స్
కంకిపాడు	శ్రీరామచంద్ర	నందిగామ	జి3 మయూరి
ఉయ్యూరు	జి3 శ్రీనివాస	జగ్గయ్యపేట	శ్రీఅలంకార్‌సినిమాస్
పామర్రు	శివరామ్	వత్సవాయి	వెంకటేశ్వర
కూచిపూడి	సత్యసాయి	మైలవరం	సంఘమిత్ర
చల్లపల్లి	కోమల	తిరువూరు	న్యూప్యాలెస్
అవనిగడ్డ	రామకృష్ణ	విస్సన్నపేట	శ్రీరామ్
పెడన	శ్రీకృష్ణతులసి	గంపలగూడెం	రామమోహన్

ANNAPURNA STUDIOS (P) Ltd release

కిల్కారీ మొబైల్ సేవలపై వైద్య సిబ్బందికి శిక్షణ



ఆరోగ్య సిబ్బందితో కిల్కారీ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు

ఉంగుటూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కిల్కారీ(చిన్నారి చిరునవ్వు)మొబైల్ వాయిస్ కాల్స్ ద్వారా అందించే సేవలపై గర్భిణులు, బాలింతలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వైద్య, ఆరోగ్య సిబ్బందికి కిల్కారీ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు సూచించారు. పెదఅవుటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో గురువారం కిల్కారీ ప్రోగ్రామ్‌పై ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్లకు ఆయన శిక్షణ ఇచ్చారు. గ్రామీణ గర్భిణులు, తల్లీబిడ్డలు కిల్కారీ సేవలను సద్వినియోగం చేసుకునేలా వారిని చైతన్యపరచాల్సిన బాధ్యత ఆరోగ్య వైద్యసిబ్బందిపై ఉందన్నారు. కిల్కారీ కాల్ నెంబర్ 01244451660ను మొబైల్‌లో సేవ్ చేసి పెట్టుకోవడంద్వారా ఈనెంబర్‌నుంచి వాయిస్ కాల్ వచ్చినప్పుడు ఆరోగ్య సమాచారం వినవచ్చునని తెలిపారు. మరల తిరిగి వినాలనుకుంటే 14423 టోల్‌ఫ్రీ నెంబర్‌కి ఫోన్‌చేయాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ షేక్ కరీముల్లా మొహీనుద్దీన్, డాక్టర్ పి.సుజాత, హెచ్‌వీ ఆర్‌జీ రోజ్‌లిన్, ఎంపీహెచ్‌ఈవో జీవకాంతరాజు, ఎంపీహెచ్ఎస్ జి.చంద్రశేఖర్, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు పురస్కారం

పెనమలూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో 584 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన పెదపులిపాకకు చెందిన అద్దేపల్లి ప్రణీతకు తెలుగు నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆరువేల రూపాయల నగదు పురస్కారాన్ని అందించారు. పోరంకిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆకునూరు సుబ్బారావు, చాగంటిపాటి చంద్రశేఖర్, శివరామకృష్ణ, తెన్నేటి ప్రకాష్, పరస బాలకృష్ణ, వణుకూరు మారుతి సురేష్‌బాబు, కుందేటి శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

హనుమాన్‌జంక్షన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో గురువారం షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అంబటి మధుమోహన్‌కృష్ణ, అయన కుటుంబ సభ్యులు, బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ, టీడీపీ నేత వేమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాఠశాల నిర్వాహకులు మాధవీలత, మరీదు వెంకటస్వామి పర్యవేక్షించారు.

భూగర్భ జలవనరుల పరిరక్షణ అందరి బాధ్యత



ఇంకుడుగుంత పనులను పరిశీలిస్తున్న స్వామినాయుడు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): భూగర్భజలవనరులను కాపాడుకునేలా ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత(మ్యాజిక్ సోక్‌పిట్) ఏర్పాటు చేసుకోవడం, కలుషితం కాకుండా కాపాడు కోవడం సామాజిక బాధ్యత అని కేంద్ర జలవనరుల కమిషన్ సభ్యుడు స్వామినాయుడు అన్నారు. మడిచర్లలో కంపసాటి రాజారావు ఇంటివద్ద ఉపాధిహామీ నిధుల ద్వారా నిర్మించిన వ్యక్తిగత మ్యాజిక్ సోక్‌పిట్(ఇంకుడుగుంత)ను గురువారం బృంద సభ్యులు పరిశీలించారు. సోక్‌పిట్‌ల నిర్మాణాల పనితీరు, నియమావళి ప్రకారం నిర్మాణాలు జరిగాయని కమిషన్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో త్రినాథ్, ఏపీడీ లక్ష్మిరెడ్డి, అడిషనల్ ప్రోగ్రాం అధికారి ఎస్.అశోక్‌కుమార్, జూనియర్ ఇంజనీర్ నాగరాజు, సాంకేతిక సహాయకులు సాయితేజ, వినయ్, పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు, సుజాత, గ్రామస్థులు పాల్గొన్నారు.



పాఠశాలకు మోటార్ అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు మద్దినేని వెంకటేశ్వరరావు

నట్టల నివారణ మందుతో వ్యాధి నిరోధక శక్తి

ఉంగుటూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకల్లో నులిపురుగులను నిర్మూలించి, వాటి ఎదుగుదలకు దోహదం చేసే నట్టల నివారణమందును అందించడం ద్వారా జీవాల్లో వ్యాధినిరోధకశక్తి పెరి గి పెంపకందార్లకు ఆర్థికంగా మేలు చేకూరుతుంద ని ఇందుపల్లి, ఆత్కూరు పశువైద్యాధికారులు డాక్ట ర్ జి.సుధీర్‌బాబు, డాక్టర్ ఎన్.నాగార్జున తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మానికొండ, ఆత్కూరు గ్రామాల్లో జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీచేశారు. సిబ్బంది 450 గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేశారు. మండలంలో షెడ్యూ ల్ వారీగా ప్రతి గ్రామంలో జీవాలకు జూలై 10 వరకు నట్టల నివారణ మందులు వేయనున్నట్లు వెటర్నరీ డాక్టర్లు తెలిపారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి రవికుమార్, జీవాల పోషకులు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలకు మోటార్ అందజేత

గన్నవరం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): చింతలపేటలోని ఎంపీపీ పాఠశాలకు నీటి మోటార్‌ను గురువారం ఎంపీటీసీ సభ్యుడు మద్దినేని వెంకటేశ్వరరావు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంగా పని చేసిన డీఎస్ఎస్ కుమారిని సత్కరించారు. హెచ్ఎం పాగోలు వెంకట వరప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ మాండ్రు రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

ఉయ్యూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఏజీ అండ్ ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థినులకు ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు నర్రా సుధారాణి ఆధ్వర్యంలో రూ.12 వేల ఆర్థిక సాయం అందజేశారు. కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున, మరో విద్యార్థినికి రూ.2వేలను క్లబ్ కార్యదర్శి అన్నే రాణి గురువారం అందజేశారు. కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం: 9885821929, జీఎం: 9985411234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

WANTED

» KG Teachers wanted for a school at Edupugallu., Sal: 12,000/- PM, Qua: Any degree, Mini 2 year Experience: ✆ 99513 37199
AJB- 617

» టీచర్స్ కావలెను: జై కిసాన్ స్టీల్ కంపెని ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, మెయిన్ బజార్, విజయవాడ-1లో HINDI, MATHS, PS, NS నిమిత్తము అనుభవం కలిగిన BED FULL TIME టీచర్స్ కావలెను. ✆ 95057 31014, 79819 94744
AJB- 3165

★ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. జీతం 18K. సంప్రదించు 9848999184 / 9640648899
AJH-15196

PLOTS FOR SALE

» బెస్ట్ ఆఫర్ కేసరపల్లి-ఉప్పులూరు పోర్టు టు పోర్టు 200 అ. రోడ్డు, పెట్రోల్ బంక్ ప్రక్కన యుగంధర్ CRDA లే అవుట్‌లో ఎయిర్‌పోర్టు, మేధ, HCLకి 2KM, E/F 364 గ. కలదు. గ.14,000/- స్పాట్ రిజిస్ట్రేషన్. Hyma Prasad ✆ 99596 45468
AJB- 121

» భవానీపురం ఆంధ్రా హాస్పిటల్, D-మార్ట్ ఎదురుగా OYO హోటల్ లైన్ W/F 285 గ.లు గజం 60,000/- 25" రోడ్డు, స్పాట్ రిజిస్ట్రేషన్. Hyma Prasad ✆ 99596 45468
AJB- 122

» ఎనికేపాడు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కాంపౌండుకు ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకొనుటకు CC రోడ్డు, అండర్ గ్రౌండ్, డ్రైనేజి, కాంపౌండ వాలు 200 గజాలు, ప్లాటు గజం 33,000/-. బ్యాంకు లోను 50%. Hyma Prasad 99596 45468
AJB - 131

★ Ready-To-Construct 290గ స్థలం + 5 ఫ్లోర్లకు అప్రూవ్డ్ ప్లాన్, 3 ఫేజ్, బోరుతో, పందరీపురం, అశోక్‌నగర్, 9848419818
AJH-2489

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235538

BUSINESS OFFER

★ Business Partner విజయవాడలో అప్రూవ్డ్ ప్లాన్స్ ఉన్న అపార్ట్‌మెంట్స్ నిర్మాణంలో 2-4 Cr పెట్టుబడి పెట్టగలిగే భాగస్వాములు కావలెను. 9581551199
AJH-2490

FLAT FOR SALE

★ Luxury-3BHK [East] 1700sft, 70sy, No GST, OC-Loan-Ready, Opp. Dmart, Patamata, 95L, Call: 9848419818, 9581551199
AJH-2488

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?



మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు
GST 5% Extra

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
25% సిటీ / జిల్లా ప్రకటనలకు డిస్కౌంట్
15% జోన్ ప్రకటనలకు డిస్కౌంట్
పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ఎమర్జెన్సీ రోజులు ప్రజాస్వామ్యానికి అపహాస్యం

● కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎమర్జన్సీ కాలం నాటి చీకటి రోజులు ప్రజాస్వామ్య విలువలను కాలరాశాయని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మచిలీపట్నం రాజాసెంటర్‌లోని వేమూరి వెంకట సుబ్బయ్య కల్యాణ మండపంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అధికారదర్పంతో ఎమర్జన్సీ విధించారన్నారు. ఆయా రోజుల్లో వివాహం కాని వారికి కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారన్నారు. బీజేపీ నేతలను అక్రమంగా జైలుకు పంపారన్నారు. దీంతో ప్రజలు దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తం చేసి జనతా ఫ్రంట్ అభ్యర్థులకు పట్టం గట్టారన్నారు. వాజ్‌పేయి వంటి ప్రముఖులను కూడా జైలుకు పంపారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమర్జన్సీ కాలంలో జైలుశిక్ష అనుభవించిన కొమరగిరి కృష్ణమోహనరావు రచించిన పుస్తకాన్ని ఆయన కుమారుడు కొమరగిరి చంద్రశేఖర్ అందజేశారు. అనంతరం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ జిల్లా నేత బొడ్డు సునీల్‌కుమార్ తదితరులు కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించారు. సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంటా సతీష్, పీ సాయి, ఎస్ నగేష్‌బాబు, ఎం శివరామ్ పాల్గొన్నారు.



ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ గంగాధరరావు నేతృత్వంలో పోలీసు శాఖకు వాహనాలను అప్పగిస్తున్న జీఎస్ రావు

పోలీసు శాఖకు మరో 3 వాహనాలు

● ఐజీ చేతులమీదుగా అప్పగింత

అవనిగడ్డ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గానికి చెందిన కార్పొరేట్ దిగ్గజం, వితరణ శీలి జీఎస్ రావు అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసులకు మరో మూడు బొలేరో వాహనాలు సమకూర్చారు. నాగాయలంక గ్రామానికి చెందిన గడ్డిపాటి శ్రీనివాసరావు (జీఎస్ రావు) లిఖిత ఇన్‌ఫ్రా కంపెనీ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. తన జన్మస్థానమైన అవనిగడ్డ నియోజకవర్గంలో పోలీసు అధికారులు మరింత వీలుగా విధులు నిర్వహించేందుకు మొత్తం 10 బొలేరో వాహనాలను సమకూర్చేందుకు ముందుకొచ్చారు. తొలి విడతగా నాగాయలంక పోలీస్ స్టేషన్‌కు 2 నెలల క్రితం వాహనాన్ని సమకూర్చిన ఆయన రెండవ విడతగా మూడు బొలొరో వాహనాలను ఐజీ అశోక్ కుమార్ చేతులమీదుగా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు ద్వారా పోలీసు శాఖకు అప్పగించారు. నియోజకవర్గంలోని ఆరు పోలీసు స్టేషన్లకు ఒక్కో వాహనం, రెండు సర్కిల్ కార్యాలయాలకు ఒక్కో వాహనం, డీఎస్పీ కార్యాలయానికి ఒక వాహనం, హైవే పెట్రోలింగ్ విధులకు మరో వాహనం కలిపి మొత్తం 10 వాహనాలను ఆయన సమకూర్చనుండగా, ఇప్పటివరకు నాలుగు వాహనాలను అప్పగించారు. జూలైలో మిగిలిన ఆరు వాహనాలు పోలీసు శాఖకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేసి సంబంధిత పత్రాలను ఎస్పీకి అందించారు. జీఎస్ రావు దాతృత్వం మరింత మందిలో స్ఫూర్తి కలిగించాలని తద్వారా పోలీసు శాఖ వాహనాల కోసం పెట్టాల్సిన ఖర్చును ఇతర కార్యక్రమాలకు ఖర్చుపెట్టే వెసులు కలుగుతుందని ఐజీ పేర్కొంటూ జీఎస్ రావును ఘనంగా సత్కరించి పోలీసు శాఖ తరపున జ్ఞాపికను అందజేశారు. దివి ప్రాంత ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, తుమ్మల చౌదరిబాబు, కోనేరు బలరాం పాల్గొన్నారు.



రఘురామకృష్ణంరాజుకు వినతిపత్రం అందజేస్తున్న ఈశ్వరరావు

రవాణారంగానికి పూర్వవైభవం

● శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు

● ట్రైనీ డ్రైవర్లకు సర్టిఫికెట్లు అందజేత

హనుమాన్‌జంక్షన్ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రవాణా రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు జీవో త్వరలోనే తెస్తామని, నూతన సాంకేతికతను అర్థం చేసుకుని రాణించేలా డ్రైవర్ల పనితీరు మెరుగుపరిచేందుకు లారీ ఓనర్స్ అసోసియేషన్ ఇనిస్టిట్యూట్ చేస్తున్న కృషి అభినందనీయమని శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. అంపాపురంలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటరుకు రాష్ట్ర రవాణా శాఖ నుంచి అధికారిక గుర్తింపు (అక్రిడిటేషన్) వచ్చిన సందర్భంగా గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇనిస్టిట్యూట్‌లోని భారీ యంత్రాల విడిభాగాల ఆధారంగా శిక్షణను, అత్యాధునిక సాంకేతికతో కూడిన భారీ, చిన్న తరహా వాహనాల సిమ్యులేటర్లను పరిశీలించారు. శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన 4,6 లైన్ల రహదారిని కారులో వెళుతూ పరిశీలించారు. తదనంతరం ఇనిస్టిట్యూట్‌కు అక్రిడిటేషన్ వచ్చిన తరువాత హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ ట్రైనీలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎంతో అభిమానించే ఎన్టీఆర్ హీరోగా డ్రైవర్ రాముడు చిత్రీకరణ జరిగిన ప్రాంతంలోనే డ్రైవింగ్ స్కూల్ 20 ఏళ్ల కిత్రం ఏర్పాటు కావడం, అది జిల్లాకే కాక రాష్ట్రానికే తలమానికంగా ఉన్నత ప్రమాణాలు పాటించడం గర్వకారణంగా ఉందన్నారు. డ్రైవర్లు తగు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారణతోపాటు పర్యావరణ పరిరక్షణకు సహకారం అందిస్తూ ఓనర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు జీవో గురించి వినతిపత్రం ఇచ్చారని కూటమి ప్రభుత్వం రవాణారంగానికి ఊతమిచ్చేలా రవాణా వాహనాలపై ఏడాదికి రూ.23వేలున్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3వేలకు తగ్గించిందని దానిపై త్వరగా జీవో విడుదలయ్యేలా మంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం రఘురామకృష్ణంరాజును ఘనంగా సత్కరించారు. ది కృష్ణాడిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుమోతు రాజా, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (జేటీసీ) ఏ మోహన్, ఆర్టీవో (గుడివాడ) నిమ్మగడ్డ శ్రీనివాస్, రాష్ట్ర లారీ ఓనర్ల సంఘ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు, లారీ ఓనర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు రావి గోపాలరావు, మాజీ అధ్యక్షుడు పీఎస్‌వీ ప్రసాదరావు, జిల్లా లారీ ఓనర్స్ సంఘ ఉపాధ్యక్షుడు కేవీఎస్ చలపతిరావు, కే సత్యనారాయణరాజు, ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, కార్యదర్శులు చెన్నుపాటి వినయ్, రావి శరత్‌బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

● డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడతాం

● మెగా వాకథాన్‌లో కలెక్టర్ లక్ష్మీశ



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, విద్యార్థులు

కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎక్కడైనా మాదకద్రవ్యాల ఆనవాళ్లు కనిపిస్తే ఉపేక్షించేది లేదని, చట్టాలు గట్టిగా ఉన్నాయని, డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి దూరం చేసేవరకు నిద్రపోమని, విక్రేతలూ ఖబడ్దార్ అంటూ కలెక్టర్ లక్ష్మీశ గట్టిగా హెచ్చరించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐజీఎం మైదానం నుంచి ఎంజీ రోడ్డులో మెగా వాక్‌థాన్ జరిగింది. ప్రజలకు డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన పెంచి, మాదక ద్రవ్య రహిత జిల్లా, రాష్ట్ర, దేశం లక్ష్యంగా నిర్వహించిన ఈ వాక్‌థాన్‌లో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా నినదించారు. యువతా మేలుకో.. మత్తు మానుకో అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈగల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమిస్తున్నామన్నారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, తీసుకొంటున్నా సమీప పోలీస్ స్టేషన్ లేదా సచివాలయంలో సమాచారం అందించాలని, ఈగల్ టోల్‌ఫ్రీ నెంబరు 1972 అందుబాటులో ఉందన్నారు. పోలీసు కమిషనర్ ఎస్‌వీ రా జశేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతోందని, పిట్ ఎన్‌డీపీఎస్ చట్టాన్ని సైతం ప్రయోగించడం జరుగుతోందన్నారు. ఈ చట్టం కింద 11 మందికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పటికే అయిదుగురిపై ఈ చట్టాన్ని ప్రయోగించినట్లు వివరించారు. ఈ చట్టం ద్వారా విచారణ లేకుండా దాదాపు ఏడాది పాటు జైలుపాలయ్యే పరిస్థితి ఉంటుందని, చాలా కఠినంగా వ్యవహరిస్తున్నామనే సందేశాన్ని అసాంఘిక శక్తులకు చెప్పేందుకు ఈ వాక్‌థాన్ నిర్వహించినట్టు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని, మాదక ద్రవ్యాలతో మనిషి నిర్వీర్యమవడంతో పాటు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. అనంతరం నేను సైతం నా జీవితంలో ఎప్పుడూ మాదక ద్రవ్యాలు వాడనంటూ ప్రతిజ్ఞ చేశారు. ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీలు కేజీవీ సరిత, ఏబీటీఎస్ ఉదయరాణి, అదనపు డీసీపీ జి.రామకృష్ణ, ఏసీపీ కేదామోదరరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం సుహాసిని, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ కొల్లేటి రమేష్, వివిధ కళాశాలల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్యానికి భరోసా కల్పిద్దాం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టి బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టాస్క్‌ఫోర్స్ బృందాలు దాడులు ఉధృతం చేయాలన్నారు. దాడుల్లో గుర్తించిన బాల కార్మికులకు వృత్తి విద్యాకోర్సులు, ఒకేషనల్ కోర్సుల్లో చేర్పించి ఆసరా కల్పించాలన్నారు. పీ-4లో వారి తల్లిదండ్రుల బంగారు కుటుంబాలకు యజమానులు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాసవి మహిళా మండలి స్వచ్ఛంద సంస్థలో నైపుణ్య శిక్షణ, ఒకేషనల్ ఇంటర్ కోర్సుల్లో ఉచిత విద్యను అందించి శిక్షణ అందించాలని సూచించారు. ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్న ప్యాన్ ఇండియా చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్‌లో గుర్తించిన 13 మంది అడల్ట్ అండ్ లేబర్‌కు కనీస వేతనాలు చెల్లింపుతో పాటు బాలకార్మిక వ్యతిరేక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సీహెచ్ ఆషారాణి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డీ రామచంద్రరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జే ఇందుమతి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ జీ మహేశ్వరరావు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బీ కీర్తి, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్, దిశ స్టేషన్ ఆఫీసర్ కే వాసవీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్ల ఏర్పాటుకు కృషి

● ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



మెప్మా అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

వన్‌టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విజయవాడ నగర పరిధిలో డ్వాక్రా సంఘాల అభివృద్ధికి వారు తయారు చేస్తున్న ఉత్పత్తుల మార్కెటింగ్‌కు డ్వాక్రాబజార్లు ఏర్పాటు చేయాలని, తద్వారా ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, అప్పుడు మాత్రమే సీఎం చంద్రబాబు ఆశయం మేరకు కుటుంబంలో ఒక వ్యాపారవేత్త అభివృద్ధి చెందుతారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ మెప్మా డిపార్టుమెంట్ అధికారులతో ఎంపీ శివనాథ్ గురువారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని దాదాపు 14వేల డ్వాక్రా గ్రూపులు వారి అవసరాలను బట్టి స్వయం ఉపాధికి కుటీర పరిశ్రమల కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. టైలరింగ్, మిల్లెట్స్ ప్రొడక్ట్ తయారీ, పేపర్ బ్యాగులు, విస్తరాకులు తయారీకి శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. అలాగే కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ఉత్పత్తులు తయారు చేసేవారికి మార్కెటింగ్ జరిగేలా ఒకే బ్రాండ్‌తో ఉత్పత్తి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ప్రభుత్వపరంగా, కేశినేని ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మెప్మా పీవో వెంకట నారాయణ, జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు కె.మీనాక్షి, టీఈలు, సీడీవోలు ఎస్.డబ్లూలు, సీవోలు, సీఎల్ఆర్‌పీలు, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్లుతో పాటు జీవీ నరసింహరావు, సొంగా సంజయ్ వర్మ, వీ నరసింహ చౌదరి, మాదిగాని గురునాథం, సంకె విశ్వనాథం పాల్గొన్నారు.

యోగా 'అంథమ్' సాంగ్ ప్రొడ్యూసర్ కావూరికి అభినందన

ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన యోగం పాటకి కాన్సెప్ట్ అండ్ ప్రొడ్యూసర్ కావూరి అశోక్ కుమార్ గురువారం గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎంపీ శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాటకు రూ.లక్ష బహుమతి లభించింది. ఏపీ బిల్డింగ్ అండ్ కనస్ట్రక్షన్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న), ఉడా మాజీ చైర్మన్ తూమాటి ప్రేమనాథ్, విజయవాడ అర్బన్ మాజీ ప్రచార కార్యదర్శి కిలారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కాలేజీని తక్షణం పునఃప్రారంభించాలి

● శాతవాహన పూర్వ విద్యార్థులు

గవర్నర్‌పేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): శాతవాహన కళాశాల యాజమాన్యంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, తక్షణమే కళాశాల పునఃప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బంది, పూర్వ విద్యార్థులు కలెక్టర్ లక్ష్మీశకు విజ్ఞప్తి చేశారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు పిన్నమనేని కృష్ణమోహన్, కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ వీ సాంబిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం కలెక్టర్‌ను కలిసి కళాశాల నిర్వహణలో జరుగుతున్న వివాదాలను వివరించారు. ప్రభుత్వ ఎయిడ్‌తో నడుస్తున్న కళాశాల, స్థలం వివాదం కారణంగా గేటుకు తాళాలు వేసి ఎవరినీ లోనికి రాకుండా స్థలం కబ్జా చేసేందుకు కొందరు యత్నిస్తున్నారని, సిబ్బందిని కూడా రానివ్వడం లేదని ప్రతినిధి బృందం కలెక్టర్‌కు వివరించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ వివాదం కోర్టులో తేలేవరకు విద్యార్థులకు నష్టం జరక్కుండా కళాశాలను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసి ప్రతినిధి బృందంలో కళాశాల పరిరక్షణ కమిటీ కో-కన్వీనర్లు శ్రీనివాసరావు, మోతుకూరి అరుణ్‌కుమార్, నవనీతం సాంబశివరావు, వల్లూరు నాగబాబు, రవికిరణ్, యార్లగడ్డ రాజేష్ ఉన్నారు.



కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, శాతవాహన కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు



అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదనలు వింటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నిర్మల, ఎమ్మెల్యే కొలికపూడి

కచ్చా డ్రెయిన్ల పూడికతీతపై కౌన్సిల్‌లో ఫైట్

● ప్రజల సొమ్ము కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని విపక్ష వైసీపీ ఆరోపణ

● వైసీపీ నాలుగేళ్ల పాలనలో పూడిక తీయించకపోవడం వల్లే అధిక ఖర్చన్న అధికార పక్షం

● తిరువూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిధులు ఖర్చు పెడదామన్న ఎమ్మెల్యే

తిరువూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలువార్డుల్లో కచ్చా డ్రెయిన్లలో పూడికతీతకు సాదర నిధుల నుంచి రూ.20 లక్షల కేటాయింపుపై అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. గురువారం నూతన పాలకవర్గం తొలి కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు (బీరువాల బాబు) తంగిరాల వెంకటరెడ్డి మాట్లాడుతూ కచ్చా డ్రెయిన్ పేరుతో రూ.లక్షలు కాంట్రాక్టర్‌కు కట్టబెట్టేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తున్నట్టు ఆరోపించగా, నాలుగేళ్లుగా వైసీపీ ఆధ్వర్యంలో డ్రెయిన్లు పూడిక తీయకపోవడంతో ప్రస్తుతం ఎక్కువ నిధులు కేటాయించాల్సి వస్తుందని టీడీపీ ఫ్లోర్‌లీడర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, కౌన్సిలర్ నాళ్లా సురేంద్ర అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని పరిశీలించిన పలువురు కౌన్సిలర్లు టీడీపీకి మద్దతు ఇస్తున్నారన్నారు. సాధారణ నిధులు అధికంగా ఖర్చుచేస్తే పట్టణంలో దోమల నివారణ, పారిశుధ్య పనులెలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. అలాగే గతంలో కచ్చాడ్రెయిన్ల పూడికతీతకు రూ.5లక్షలతో అంచనాలు వేసి పనులు చేశామని, ప్రస్తుతం రూ.25 లక్షలు ఎలా ఖర్చుచేస్తారని, పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారా అని వైసీపీ కౌన్సిలర్లు ప్రశ్నించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అందరం సమష్టిగా పాటుపడదామన్నారు. జూలై మొత్తం క్లీన్ తిరువూరులో భాగంగా ఏ వార్డులో వరదనీరు నిలవకుండా ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్వహిద్దామన్నారు. పట్టణాభివృద్ధికి మంజూరైన నిధులు రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డుల్లో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. మున్సిపల్ కమిషనర్ కె.మనోజ. ఏఈ లోకేశ్, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై అడ్డదిడ్డంగా!

ఎక్కడ పడితే అక్కడ వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్ కష్టాలు

● ఆవులు, పందులు, కుక్కలు, కోతులతో మరిన్ని ఇబ్బందులు

● వీటీపీఎస్ పాత గేటు రహదారిలో ప్రయాణం నరకప్రాయం

ఇబ్రహీంపట్నం, ఆంధ్రజ్యోతి: స్థానిక డాక్టర్ ఎన్టీటీపీఎస్ పాత గేటు రహదారి రద్దీతో కిటకిటలాడుతోంది. ఈ డబుల్ రోడ్డుపై ఎంపీడీవో, ఎంఈవో, తహసీల్దార్, ఏవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఎస్బీఐ, ఆంధ్రా, యూనియన్ బ్యాంకులతో పాటు ప్రైవేటు పాఠశాలలు, ఎన్టీటీపీఎస్ క్వార్టర్స్ ఉన్నాయి. దీంతో నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉంటుంది. అయితే, రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు రెండు వైపులా పాఠశాల బస్సులు, చెడిపోయిన వాహనాలు, టిప్పర్లు, ఇతర వాహనాలను నిలిపి రహదారిని పార్కింగ్ స్థలంగా మార్చేస్తున్నారు. భోజన హోటళ్ల బోర్డులు రోడ్డు సగానికి పైగా అడ్డుగా ఉంటున్నాయి. మోటార్‌బైక్ మెకానిక్ షాపుల వద్ద రోడ్డుపైనే మరమ్మతులు చేస్తున్నారు. దీంతో, రెండు వాహనాలు తప్పుకునే రోడ్డు ఒకే వాహనం పోయేంత ఇరుకుగా మారింది. మండల మేజిస్ట్రేట్ కార్యాలయం ఎదుట నో పార్కింగ్ బోర్డు ఉన్నా, భారీ వాహనాలు అక్కడే నిలిపేస్తున్నారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రోడ్డుపై నిలిపిన వాహనాల చుట్టూ షాపులు, ఇళ్లవారు చెత్త వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. పశువులు, కోతులు, కుక్కలు చెత్తను చిందరవందర చేస్తున్నాయి. ఈ జంతువులు రోడ్డుపైకి ఒక్కసారిగా వచ్చి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. సుమారు 50కి పైగా ఆవులు అడ్డదిడ్డంగా తిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాయి. రాత్రివేళల్లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ సరిగా పనిచేయకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఒక్కోసారి రోడ్డు పూర్తి అంధకారంలో ఉంటుంది. జిల్లా అధికారులు స్పందించి, రహదారిపై నిలిపిన వాహనాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



రహదారికి ఇరువైపులా నిలిపిన టిప్పర్లు, రోడ్డుపై వాహనాలకు అడ్డుగా నిలిచిన ఆవులు

రైతుబజారులో చౌకధరలు అమలయ్యేలా చర్యలు

● జాయింట్ కలెక్టర్ ఇలక్కియా



కృష్ణలంక/కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వినియోగదారులకు కూరగాయలు, నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. నగరంలోని కృష్ణలంక రైతుబజారును గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 15 రైతు బజార్లున్నాయని, వీటిలో నగరంలో తొమ్మిది, రూరల్‌లో ఆరున్నాయన్నారు. బహిరంగ మార్కెట్లలో కంటే రైతుబజార్లలోనే తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతుబజార్లలో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నోటీసు బోర్డులో నమోదు చేసిన ధరలకు వ్యాపారులు, పొదుపు గ్రూపు మహిళలు, రైతులు కూరగాయలు విక్రయిస్తున్నారో లేదోనని ఆమె పరిశీలించారు. పరిసరాలను మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, అమ్మకందారులకు వినియోగదారులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. రైతుబజార్లలో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని జేసీ ఇలక్కియా తెలిపారు. జేసీ వెంట ఎస్టేట్ అధికారి సీహెచ్ జాన్ విక్టర్, రైతుబజారు సిబ్బంది ఉన్నారు.

ముగ్గురంటే ముగ్గురే..!

మూత పడేందుకు సిద్ధంగా కొత్తూరు గొల్లగూడెం ఫౌండేషన్ స్కూల్స్



జి.కొండూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జి.కొండూరు శివారు కొత్తూరు గొల్లగూడెంలోని ఫౌండేషన్ స్కూల్లో ముగ్గురు విద్యార్థులే మిగిలారు. 3,4,5 తరగతులను జి.కొండూరు మోడల్ ప్రైమరీ స్కూల్లో విలీనం చేయడంతో ఇక్కడ కేవలం ఒకటి, రెండు తరగతులు మాత్రమే బోధన జరుగుతుంది. దీంతో ఇక్కడ కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే మిగిలారు. వారు కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడిన వారి పిల్లలే. గ్రామంలోకి ఐదు ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులు వస్తే అవి నిండిపోతున్నాయి కానీ గ్రామంలో అన్ని వసతులున్నా, మధ్యాహ్నం భోజనంతో పాటు ఇతర సదుపాయాలున్నా పిల్లల్ని మాత్రం ప్రభుత్వ స్కూళ్లకు పంపడం లేదు. ఇది ఒక కారణమైతే అసలు గ్రామంలో ఫౌండేషన్ స్కూల్లో చదివే వయస్సున్న వారు కేవలం 12 మంది మాత్రమే ఉన్నారు. ఈక్రమంలో ఇక్కడ అసలు స్కూల్ ఉంచాలా లేక ఉన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి స్కూల్ మూసేయాలా అనే ఆలోచనలో అధికారులున్నట్లు తెలుస్తుంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	107, 115, 126
చికెన్ విత్ స్కిన్	204
చికెన్ స్కిన్‌లెస్	214



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560

మహిళా సర్పంచ్‌లకు మూడు రోజుల శిక్షణ



హాజరైన మహిళా సర్పంచ్‌లు

గుడివాడ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మహిళా సర్పంచ్‌లు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో డి.వై.విష్ణుప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు మండలాల మహిళా సర్పంచ్‌లకు మూడు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని తెలిపారు. మగవారి కన్నా మహిళలకు ఓర్పు ఉంటుందని, గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడపాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు ఎమ్మెల్యే వర్ల నివాళి



సూర్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పమిడిముక్కల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరపురానికి చెందిన తాతినేని సూర్యనారాయణ చిత్రపటంవద్ద ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా నివాళులర్పించారు. టీడీపీ నాయకుడు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తాతినేని సాయిదత్ తండ్రి సూర్యనారాయణ ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్యే గురువారం కపిలేశ్వరపురంలో సాయిదత్, ఆయన సోదరుడు తాతినేని కృష్ణను వారి నివాసంలో కలుసుకుని పరామర్శించారు. అనంతరం సూర్యనారాయణ చిత్రపటంవద్ద టీడీపీ నాయకులతో కలసి నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు, తాతినేని రమేశ్, టి.వెంకటగంగాధరరావు, బాబి, రాహుల్ పాల్గొన్నారు.







డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడలో..

గుడివాడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో అందరి భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం నుంచి మార్కెట్ సెంటర్, వాసవీ చౌక్, ఏజీకే పాఠశాల మీదగా కైకాల కళామందిరం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసైన వాళ్లకు సమాజంతో పనిలేకుండా ఉన్మాదుల్లా తయారవుతారన్నారు. నో డ్రగ్, నో ఎడిక్షన్ అనే నినాదంతో అందరు ముందుకు సాగాలన్నారు. అనంతరం ప్రభుత్వాధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, సీఐలు కొండపల్లి శ్రీనివాస్, సి.హెచ్ నాగప్రసాద్ పాల్గొన్నారు.

పామర్రు : డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆరేపల్లి ఫంక్షన్ హాల్లో పోలీసు, రెవెన్యూశాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై గురువారం జరిగిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకోసం మనమందరం అంటూ ప్రతిజ్ఞ చేశారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జితాడిశెట్టి నరేష్, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటి వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, తహసీల్దార్ జి.రవికాంత్, ఎంఈవో గుమ్మడి పద్మవాణి, సీడీపీవో భానుశ్రీ, ఎస్సై రాజేంద్ర ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తికొండ కిషోర్, పీహెచ్‌సీ వైద్యుడు రాజేష్, పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులో ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ విభాగం,ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనా సదస్సు, ర్యాలీ నిర్వహించారు. తొలుత పాలిటెక్నిక్ నుంచి వై వంతెనవరకూ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాలను వ్యతిరేకిస్తూ ప్రతిజ్ఞ చేశారు.గుడివాడ రూరల్ సీఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరరావు తహసీల్దారు లోకరాజు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఇమ్రాన్, ఎస్సై ఎన్.వి.వి.సత్యనారాయణ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పొట్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మొవ్వలో ర్యాలీలు, మానవహారాలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులు ప్లకార్డులు చేతపట్టి గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కె.మస్తాన్, ఎస్సై విశ్వనాథ్, మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నందివాడ : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నందివాడ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల తహసీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఎస్సై కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం 9, 10 ఇంటర్ చదువుతున్న విద్యార్థులచే సమావేశం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల పట్ల పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులచే నందివాడ పురవీధుల్లో మాదక ద్రవ్యాలపై అవగాహనా ర్యాలీనీ నిర్వహించారు. అనంతరం బ్యాంక్ సెంటర్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వసంత రావు, ఎంఈవో-2 డేవిడ్ రత్నరాజు, డీటీ కిశోర్, ఆర్ఐ గణేష్, పాఠశాల హెచ్ఎం రవి పాల్గొన్నారు.



పామర్రులో..



కూచిపూడిలో..

పమిడిముక్కల : అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సం పురస్కరించుకుని మండల పరిధి గ్రామాల్లో గురువారం ర్యాలీలు నిర్వహించి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం వై.దుర్గాభవాని, ఎస్సై బి.శ్రీను, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.ఉష, పాల్గొన్నారు.

పెదపారుపూడి: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరుతూ పెదపారుపూడి జడ్పీ హైస్కూల్ ఆవరణ నుంచి విద్యార్థులతో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో విమాదేవి, తహసీల్దార్ శ్రీను నాయక్, డిటి సుందర్ రావు, ఎంఈవో బి.శ్రీనివాస్, భవాని,పాల్గొన్నారు.

తోట్లవల్లూరు : మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ ఎం కుసుమకుమారి పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుతూ శుక్రవారం తోట్లవల్లూరులో అధికారులు ర్యాలీ నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయంలో అందరూ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. సీఐ వై. చిట్టిబాబు, ఎస్సై సీహెచ్ అవినాష్, ఎంపీడీవో రవికాంత్, ఎంఈవో-1 జి వెంకటేశ్వరరావు, ఎంఈవో-2 సురేష్, సర్పంచ్ రాధిక పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో..

లైంగిక దాడికి పాల్పడిన బాలుడిపై పోక్సో కేసు నమోదు

గుడివాడ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన విషయమై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చంటిబాబు తెలిపారు. కొత్తపేటకు చెందిన బాలిక(16)పై ఆమె ఇంటి సమీపంలో నివసిస్తున్న బాలుడు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి టిడ్కో కాలనీ గృహంలోని ఓ గదిలో బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. బాలిక తల్లి ఈ నెల 23వ తేదీన ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. బాధిత బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుందని, కళాశాల నుంచి ఈ నెల 23వ తేదీన ఆలస్యంగా నీరసంగా ఇంటికి రావటం గమనించి తల్లి వివరణ కోరిందని తెలిపారు. బాలిక తనపై జరిగిన దాడి విషయాన్ని తల్లికి చెప్పిందన్నారు. నిందితుడు బాలికను భయభ్రాంతులకు గురి చేసినట్టు తెలిపారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో యాక్ట్ బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల





గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

● ఎంపీపీ గద్దె పుష్పరాణి



మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పరాణి

గుడివాడ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతులతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు అన్ని స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్‌లకు ముందుగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. శెరిగొల్వేపల్లి ఎంపీటీసీ అంగడాల రామాంజనేయులు మాట్లాడుతూ స్థానిక ప్రతినిధులకు కార్యదర్శులు, అధికారులు చెప్పటం లేదని విమర్శించారు. ముఖ్యంగా మోటూరు - గొల్వేపల్లి వెళ్లే రహదారి పక్కన చేపల చెరువుల రైతులు రోడ్డు పక్కనే చేపల చెరువుల కట్టలు వేస్తున్నా ఆర్అండ్‌బీ, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఎంపీడీవో స్పందించి రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి ఎంత ఉందో కొలిచి రాళ్లు వేయాలన్నారు. స్థానిక సమస్యలపై అధికారులు స్పందించాలని ఎంపీపీ అన్నారు. ఎంపీటీసీ రామాంజనేయులు విద్యుత్, ఇరిగేషన్, డ్రెయినేజీ అధికారులకు సమస్యల చిట్టా విప్పారు. వాటిని పరిష్కరించటానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వనందుకు నిరసనగా సమావేశంలో తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న విషయాలను స్థానిక మండల అధికారులకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యదర్శులకు ఉందని తెలిపారు. జడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ రవి, ఎంపీడీవో విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

డ్రగ్స్.. కొస్టడీ'

(5వ పేజీ తరువాయి)

చెందిన మనోహర్ అనే యువకుడు ఈ ఎండీఎంఏ రుచిని తనకు చూపించినట్టు జీవన్‌కుమార్ అంగీకరించాడు. దీంతో మనోహర్‌తో పాటు మరో నిందితుడిని కొద్దిరోజుల క్రితం పటమట పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థులే టార్గెట్‌గా..

విద్యార్థులే టార్గెట్‌గా జీవన్‌కుమార్ ఎండీఎంఏ డ్రగ్‌ను విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. తొలివిడతలో అరెస్టైన ముగ్గురు నిందితుల్లో తరుణ్‌ప్రసాద్ పెనమలూరు మండలం గంగూరులో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. ఈ ముగ్గురు నిందితుల సెల్‌ఫోన్లను పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో విశ్లేషించారు. వారి సీడీఆర్ (కాల్ డేటా రికార్డు)ను పరిశీలించారు. ఈ ముగ్గురికి తరచూ 50 నెంబర్ల నుంచి ఫోన్లు రావడం, వెళ్లడం జరిగినట్టు గుర్తించారు. ఈ 50 నెంబర్లు ఎవరి పేర్ల మీద ఉన్నాయో పోలీసులు కూపీ లాగారు. వారంతా వివిధ కళాశాల్లో చదువుతున్నారని తేలింది. అందులో కొంతమంది ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో, మరికొంతమంది ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో చదువుతున్నట్టు గుర్తించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ జాబితాను సిద్ధం చేశారు. దీన్ని పోలీసు ఉన్నతాధికారుల ముందు పెట్టినట్టు తెలిసింది. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని నిర్ణయించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పంపి కౌన్సెలింగ్ చేయాలని భావిస్తున్నారు. ఈ విద్యార్థులంతా ఏడాదిగా ఈ ముగ్గురు నిందితులతో సంభాషిస్తున్నట్టు సమాచారం. ఇలా ఎండీఎంఏను తీసుకున్న వారిలో గుంటూరు జిల్లాకు చెందిన విద్యాసంస్థల్లోని విద్యార్థులు కూడా ఉన్నారు. తల్లిదండ్రులు ఇచ్చే రూ.100, రూ.200తో ఈ ఎండీఎంఏ కొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా, ఆ విద్యార్థులంతా ఏయే కళాశాలల్లో చదువుతున్నారో తెలుసుకుని వాటి యాజమాన్యాలకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది.

పంచాయతీరాజ్‌లో సంస్కరణలకు శ్రీకారం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: జిల్లాలో రెవెన్యూ డివిజన్‌ల మాదిరిగానే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగానికి డివిజన్‌లను గతంలో ఏర్పాటు చేశారు. ఈ డివిజన్‌లకు జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ ఎంపీడీవోలను డిస్ట్రిక్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)లుగా నియమించారు. డీఎల్‌డీవో కార్యాలయాలను కూడా ఏర్పాటు చేసినా, అక్కడ పనిచేసేందుకు తగినంత మంది సిబ్బందిని ఇవ్వకపోవడంతో డీఎల్‌డీవోలు అలంకారప్రాయంగా మారారు. సచివాలయాలను పర్యవేక్షించే బాధ్యతలకే ఇప్పటివరకు పరిమితమయ్యారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో వారి అధికారాలను విస్తృతం చేసింది. డిస్ట్రిక్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)లుగా ఉన్న అధికారుల పేర్లను డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులు(డీడీవో)గా మార్పు చేసింది. ఎంపీడీవోలతో పాటు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా విభాగాల్లో డివిజన్ స్థాయిలో పరిపాలనా అంశాలను పర్యవేక్షించే పూర్తిస్థాయి బాధ్యతలను వీరికి అప్పగించింది. డీడీవోలు తమ పరిధిలోని మండలాల్లో నెలలో కనీసంగా 20 రోజుల పాటు పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించి కలెక్టర్‌కు నివేదికలు సమర్పించాలి. తమ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సెలవుల మంజూరు, ఇతరత్రా పరిపాలనాపరమైన అంశాలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ఎంపీడీవోలు, ఇతర సిబ్బంది టూర్‌లకు వెళితే వారికి టీఏలు మంజూరు చేసేందుకు కౌంటర్ సంతకం డీడీవోలు చేయాలి. పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది అక్రమాలకు పాల్పడితే వారిపై సీసీఏ నిబంధనల ప్రకారం విచారణలు చేసి, నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించాలి. డీడీవోలు ఆరు నెలలకు ఒకసారి తమ పరిధిలో ఉన్న మండల పరిషత్ కార్యాలయాలను తనిఖీ చేయాలి. ఆడిట్ అభ్యంతరాలు, సర్‌చార్జీలు, తదితరాలను పర్యవేక్షించాలి. ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైతే, విచారణ చేసి కలెక్టర్, జెడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారులకు నివేదికలు సమర్పించాలి.

నెలకు మూడు పంచాయతీల్లో పర్యటన

డీడీవోలు తమ పరిధిలో పనిచేసే డీఎల్‌పీవోల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలి. నెలలో కనీసంగా మూడు పంచాయతీలను తనిఖీ చేయాలి. పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగితే డీడీవోలే విచారణ చేయాలి. ఇంటిపన్నుల వసూలును కూడా వేగంగా జరిగేలా చూడాలి. పారిశుధ్య నిర్వహణ, వేసవిలో తాగునీటి సరఫరా, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ వంటి పనులను డీడీవోలు చూసుకోవాలి. డీఎల్‌పీవో పోస్టులు ఖాళీగా ఉంటే ఆ బాధ్యతలను కూడా డీడీవోలే నిర్వర్తించాలి. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, గ్రామీణ తాగునీటి సరఫరా, ఇతర విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు తరచూ ఆయా విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాలను డీడీవోలు నిర్వహించాలి.

డ్వామా పీడీ, డీపీవో అధికారాల్లో కోత!

ఇప్పటి వరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగంలో పరిపాలనా పరమైన అంశాలను పంచాయతీ అధికారి(డీపీవో) పర్యవేక్షించేవారు. డీఎల్‌పీవోలు డీపీవో పర్యవేక్షణలోనే ఉండేవారు. జిల్లా పరిషత్ సీఈవో పరిధిలో ఎంపీడీవోలు పనిచేసేవారు. డ్వామా విభాగంలో ఏపీడీలంతా డ్వామా పీడీ పర్యవేక్షణలో ఉండేవారు. ప్రస్తుతం డీఎల్‌పీవోలు. ఎంపీడీవోలు, డ్వామాలో పనిచేసే ఏపీడీలను డీడీవోల పరిధిలోకి తీసుకురావడంతో డీపీవో, జెడ్పీ సీఈవో, డ్వామా పీడీ అధికారాలు కొంత మేర తగ్గనున్నాయి. డీడీవోలు ఇచ్చిన నివేదికలు డీపీవో, జెడ్పీ సీఈవో, డ్వామాపీడీల ద్వారా కలెక్టర్‌కు చేరనున్నాయి.

డీడీవో కార్యాలయాల ఏర్పాటుపై దృష్టి

ప్రభుత్వ ఆదేశాల మేరకు డీడీవో కార్యాలయాల ఏర్పాటుపై జిల్లా అధికారులు దృష్టి సారించారు. మచిలీపట్నంలోని డీడీవో కార్యాలయం జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో అద్దె భవనంలో ఉంది. గుడివాడ డీడీవో కార్యాలయం మండల పరిషత్ కార్యాలయంలో ఒకటి రెండు గదుల్లో నడుస్తోంది. డీడీవో కార్యాలయంలోనే డీఎల్‌పీవో, ఏపీడీ కార్యాలయాలు ఏర్పాటు చేయనుండటంతో డీడీవో కార్యాలయాలను మార్చే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇక్కడే వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బంది, అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహించేందుకు అవసరమైన గదులు, విశాలమైన స్థలం ఉన్న కార్యాలయాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉంటే వాటికి మరమ్మతులు, సరిపడినంత ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారు.

విత్తన కష్టం!

(5వ పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనైనా రైస్‌మిల్లరు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చే ఈ రకాన్ని సాగు చేసేందుకే రైతు ఇష్టపడుతున్నాడు. ఇతర రకాలను సైతం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మిల్లర్లు ఎక్కువగా 1061 రకాన్ని కొనుగోలు చేసేందుకు ఇష్టపడతారు. 1318 రకం దిగుబడి ఎక్కువగా వస్తుందనీ, ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని అధికారులు మిల్లర్లతో సమావేశమై చెప్పినప్పటికీ రైతాంగం ఎక్కువగా 1061 సాగుకే మొగ్గు చూపుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఆయా ప్రాంతాలకు అనుగుణంగా, నీటి లభ్యత, నేలస్వభావం తదితర కారణాలతో ప్రత్యేకంగా ఒకేరకాన్ని సాగు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు ఆయా రకాల విత్తనాలను సరఫరా చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999

AJB-235538

WANTED

» టీచర్స్ కావలెను: జై కిసాన్ స్టీల్ కంపెని ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, మెయిన్ బజార్, విజయవాడ-1లో HINDI, MATHS, PS, NS నిమిత్తము అనుభవం కలిగిన BED FULL TIME టీచర్స్ కావలెను. © 95057 31014, 79819 94744

AJB- 3165

★ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులకు / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. జీతం 18K. సంప్ర: 9848999184 / 9640648899

AJH-15196

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి




27 జూన్ 2025
పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు
గౌ॥ శ్రీ వర్ల కుమార్ రాజా గారికి
జన్మదిన శుభాకాంక్షలు
పల్లె బాట
ప్రగతి పథం
పల్లె నిద్ర
ప్రజా వేదిక
LEADER
అను నిత్యం ప్రజాహితం.... నియోజకవర్గ ప్రగతికి ఆయన జీవితం అంకితం.....
తెలుగుదేశంపార్టీ - పామర్రు నియోజకవర్గం

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)



బ్రాయిలర్ బర్డ్	107, 115, 126
చికెన్ విత్ స్కిన్	204
చికెన్ స్కిన్‌లెస్	214

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560

ట్రిపుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థినుల ఎంపిక

కోడూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని హెచ్‌ఎం ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇమడాబత్తిన పల్లవి, అప్పల భవిత, బత్తుల ప్రవల్లిక, పామర్తి లౌక్య, బొమ్మిడి తేజ, జరుగు డోనా సీట్లు సాధించారన్నారు. విద్యాకమిటీ, పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.





బంటుమిల్లిలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, నాగాయలంక, చల్లపల్లిలో విద్యార్థుల మానవహారాలు

మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీలు




కోడూరు, పెడనలో..

మచిలీపట్నం టౌన్/పెడన/అవనిగడ్డ రూరల్/నాగాయలంక/మోపిదేవి/కోడూరు/చల్లపల్లి/ఘంటసాల, జూన్ 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను మెరుగుపరచుకోవాలని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జి.గంగాధరరావు సూచించారు. కృష్ణవేణి ఐటీఐలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల అమ్మకాలపై సమాచారాన్ని 14405 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలన్నారు. పెడనలో భట్ల జ్ఞానకోటయ్య జడ్పీ హైస్కూల్ నుంచి బంటుమిల్లి రోడ్డు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎండీవో ఎ.అరుణ కుమారి, ఎంఈవో-2 వై.వి.హరనాథ్, ఏఎస్ఐ లక్ష్మణరావు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ శివరామకృష్ణ, సీఐ యువరాజ్, ఎస్సై శ్రీనివాస్, ఎంపీడీవో మరియకుమారి, పంచాయతీల కార్యదర్శులు, డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. నాగాయలంకలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి నుంచి సెంటర్ ద్వారా మహిళలతో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వెలుగు తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయప్రసాద్, ఎస్సై రాజేష్, ఏపీవో దాస్, సిబ్బంది పాల్గొన్నారు. మోపిదేవిలో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులతో తహసీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ శ్రీవిద్య, ఎస్సై సత్యనారాయణ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమా, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కోడూరులో ఎస్సై చాణక్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, శ్రీకోట రాఘవయ్య కళాశాల విద్యార్థులు 200 మందికిపైగా పాల్గొన్నారు. ఎంఈవో రామదాసను, ఈవోపీఆర్డీ నాగరేవతి, డిప్యూటీ తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి పాల్గొన్నారు. హంసలదీవి పాలకాయతిప్ప పాఠశాలల విద్యార్థులకు పాలకాయతిప్ప మెరైన్ సీఐ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. చల్లపల్లిలో రాజా హైస్కూల్, జడ్పీ హైస్కూల్, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. విద్యార్థులతో ఎస్సై పీఎస్వీ సుబ్రహ్మణ్యం ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీటీ శ్రీలత, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, ఎంఈవో పి.వెంకటేశ్వరరావు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు. ఘంటసాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలసి గ్రామపురవీధుల్లో ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. సత్రం సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, ఎంఈవో -2 మోమిన్, డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.



మచిలీపట్నంలో మాట్లాడుతున్న జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గంగాధరరావు

మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం: ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

బంటుమిల్లి: మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బంటుమిల్లిలో నిర్వహించిన అవగాహనా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం మాదక ద్రవ్యాల వాడకంపై ఉక్కుపాదం మోపిందన్నారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

గ్రంథాలయాల సెస్సు వసూలు చేయాలి



మాట్లాడుతున్న జేసీ గీతాంజలి శర్మ

మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్సును వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జేసీ, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి గీతాంజలి శర్మ ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మునిసిపాలిటీలు, పంచాయతీల నుంచి రూ.40 కోట్ల సెస్సు రావాల్సి ఉందని, ఇప్పటి వరకు రూ.31 కోట్లు వసూలయిందని తెలిపారు. రూ.4 కోట్ల 37 లక్షల ఖర్చును ఆమోదించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి రవికుమార్, డీఈవో రామారావు, వయోజన విద్యాశాఖ డీడీ బేగ్, సమాచార శాఖ డీడీ వెంకటేశ్వర ప్రసాద్, డీపీవో ఏవో సీతారామయ్య, కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి



కమిషనర్ బాపిరాజుకు వినతిపత్రం ఇస్తున్న మునిసిపల్ ఉద్యోగుల సంఘ నాయకులు

మచిలీపట్నం టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలంటూ మునిసిపల్ కమిషనర్ బాపిరాజుకు గురువారం సీఐటీయూ నాయకులు, మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు బి.సుబ్రహ్మణ్యం తదితరులు వినతిపత్రం ఇచ్చారు. జీవో 36 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటారని కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. యూనియన్ అధ్యక్షురాలు సీహెచ్ బుల్లెమ్మ, నాయకులు సీహెచ్ జయరావు, యర్రంశెట్టి దుర్గాప్రసన్నుడు, యర్రంశెట్టి విజయ, భట్రాజు సుబ్బారావు, కోసూరి శ్రీనివాసరావు, కోసూరి నాంచారయ్య, ఏఐటీయూసీ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మోదుమూడి రామారావు పాల్గొన్నారు.



నందమూరులో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, గ్రామస్థులు

నందమూరును ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుదాం

● మచిలీపట్నం డీఎల్పీవో పద్మావతి పిలుపు

పెడన, జూన్ 26(ఆంధ్రజ్యోతి): గ్రామస్తులందరినీ భాగస్వాములను చేసి నందమూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని మండల ప్రత్యేక అధికారిణి, మచిలీపట్నం డీఎల్పీవో పద్మావతి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం నందమూరులో ఆమె పర్యటించారు. గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. వచ్చే వారం గ్రామానికి కేంద్ర బృందం వస్తుందని తెలిపారు. తహసీల్దార్ కె.అనిల్‌కుమార్, ఎండీవో ఎ.అరుణకుమారి, ఐసీడీఎస్ బంటుమిల్లి ప్రాజెక్టు అధికారిణి సముద్రవేణి పాల్గొన్నారు.

ఓడీఎఫ్-2 పంచాయతీలుగా పులిగడ్డ, అశ్వారావుపాలెం

అవనిగడ్డ రూరల్: ఓడీఎఫ్-2 పంచాయతీలుగా పులిగడ్డ, అశ్వారావుపాలెం ఎంపికయ్యాయని, వాటిని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ అధికారులకు ఎంపీడీవో మరియాదేవి సూచించారు. స్వచ్ఛ కార్యక్రమాలను రోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంపై ఆమె అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో అప్పలనరసమ్మ, ఏపీఎం శ్రీనివాస్, సీడీపీవో, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బంగారు పతకాల విజేతకు అభినందన



నవ్యను అభినందిస్తున్న నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్

మచిలీపట్నం టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో నోబుల్ కళాశాల ఎంఎస్సీ విద్యార్థిని మస్నెం నవ్య రెండు విభాగాల్లో బంగారు పతకాలు సాధించింది. గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేశ్ నుంచి బంగారు పతకాలు పొందింది. నవ్యను గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఎర్నెస్ట్‌తో పాటు అధ్యాపకులు రోహిణి, పద్మిని అభినందించారు.

ఘనంగా వారాహి నవరాత్రులు ప్రారంభం

నాగాయలంక, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కృష్ణానది తీరంలో కొలువైన కనకదుర్గాదేవి ఆలయంలో వారాహి నవరాత్రులు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే గుప్త నవరాత్రుల్లో భాగంగా తొలి రోజు తెల్లవారుజామున అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు ముదునూరి శ్రీనివాసశాస్త్రి, అచ్యుత శేఖర శర్మ బ్రహ్మత్వంలో వారాహి మాత ఉత్సవమూర్తికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. అనంతరం భక్తుల దర్శనార్థం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



వారాహి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఘనంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ జన్మదినోత్సవం



పుట్టినరోజు సందర్భంగా నాగేశ్వరరావుపేటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పెడన/బంటుమిల్లి/గూడూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ జన్మదినోత్సవం గురువారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో బంటుమిల్లిలోని పద్మావతి, గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగేశ్వరరావుపేటలో రోడ్డుకు ఇరుపక్కలా మొక్కలు నాటారు. నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యుల సమక్షంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు గజమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. టీడీపీ పెడన నాయకులు వహబ్‌ఖాన్, కమ్మగంటి బాబు, వీఅం శ్రీనివాస్, తమ్మా భీమయ్య, ఎలిగట్ల ప్రసాద్, పరసా జితేంద్ర, సులేమాన్‌దాదా, భట్ట శంకరరావు తదితరులు నాగేశ్వరరావుపేటలోని కృష్ణప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పెడనలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో టీడీపీ గూడూరు మండల నాయకులు ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు అన్నదానం చేశారు. బొల్లా రాజేష్, ఎస్‌ఏ బేగ్, వన్నెంరెడ్డి సాయికిరణ్ పాల్గొన్నారు. గూడూరు ప్రధాన సెంటర్‌లో ఆర్‌పీఐ(ఏ) పార్టీ జిల్లా అధ్యక్షుడు శీలం ధనరాజ్ ఏర్పాటు చేసిన భారీ కేకును డీసీ చైర్మన్ పోతన స్వామి, కూటమి నాయకులు ఎస్ఏ బేగ్, కోలపల్లి రజని, మాజీ సర్పంచ్ పోతన రామోజీ కట్ చేశారు. ఆస్పత్రి డైరెక్టర్ బేతాళ స్వామి, బచ్చుల రామాంజనేయులు, పోలగాని గోపాలరావు, రావి సత్యనారాయణ, జన్ను జగన్ పాల్గొన్నారు.

హసీంబేగ్‌కు ఉత్తమ సేవా కార్యకర్త అవార్డు



మంత్రి నారా లోకేశ్ నుంచి పత్రాన్ని అందుకుంటున్న హసీంబేగ్

మచిలీపట్నం టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ నియోజకవర్గంలో ఎక్కువ పార్టీ సభ్యత్వాలు చేసిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు హసీంబేగ్‌కు మంత్రి నారా లోకేశ్ ఉత్తమ సేవా కార్యకర్త అవార్డును అందజేశారు. హసీంబేగ్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, పార్టీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, కార్యదర్శి బచ్చుల అనిల్‌కుమార్ గురువారం అభినందించారు.

అగ్నిప్రమాద బాధితురాలికి జనసేన సాయం

చల్లపల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): వెలివోలు అగ్నిప్రమాద బాధితురాలు కొడాలి ఝాన్సీకి జనసేన నేతలు చేయూత అందించారు. ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ గురువారం బాధితురాలిని పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామీణ యువజన వికాససమితి తరఫున నూతన వస్త్రాలు, దుప్పట్లు అందచేశారు. జనసేన ఆధ్వర్యంలో అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి రూ.5వేలు, చల్లపల్లి మండల సీనియర్ నాయకుడు అడపా రాంబాబు రూ.3వేలు అందించారు. చల్లపల్లి పట్టణ అధ్యక్షుడు బొందలపాటి వీరబాబు 25 కిలోల బియ్యం, వెలివోలు గ్రామ నాయకుడు పెనుమత్స కృష్ణ వంటపాత్రలు అందించారు. ప్రభుత్వం ద్వారా పక్కాగృహం మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషిచేస్తున్నట్లు వెంకట్రామ్ తెలిపారు. పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ పాల్గొన్నారు.

ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు



ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ గంగాధరరావు

మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం నేరమని వాహనదారులకు ఎస్పీ గంగాధరరావు వివరించారు. గురువారం సాయంత్రం ఎస్పీ నగరంలో ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించారు. మితిమీరిన వేగం మంచిదికాదని ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.

వృద్ధులకు రేషన్ పంపిణీ ప్రారంభం



వృద్ధురాలి ఇంటికి వెళ్లి రేషన్ పంపిణీ చేస్తున్న డీలర్

కోడూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేషన్‌డీలర్లు గురువారం 65 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగులకు రేషన్ పంపిణీని ప్రారంభించారు. 30వ తేదీవరకు జూలై నెల రేషన్‌ను ఇంటింటికీ వెళ్లి అందిస్తామని తెలిపారు. మండలవ్యాప్తంగా 34 రేషన్‌డిపోల ద్వారా రేషన్ పంపిణీ చేశారు.

మలబార్‌లో కొత్త ఆవిష్కరణలు

మచిలీపట్నం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ వజ్రాల ఆభరణాల అమ్మకాలు నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ గురువారం కొత్త ఆవిష్కరణలు చేసింది. నువా ఫైన్ డైమండ్స్‌ను ఆవిష్కరించింది. మచిలీపట్నం మలబార్ షోరూం హెచ్‌వోడీ నాస్విక్, మార్కెటింగ్ హెడ్ వీరకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చల్లపల్లి ఎంఈవోగా కె.సుజాత

చల్లపల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): చల్లపల్లి ఇన్‌చార్జి ఎంఈవోగా కె.సుజాత గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈవో-1 గా పనిచేసిన జీఎన్‌బీ గోపాల్ మోపిదేవికి బదిలీపై వెళ్లారు. సుజాత అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. సుజాతకు హెచ్‌ఎం కైతేపల్లి దాస్, ఉపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వరరావు, నరసింహరాజు, లక్ష్మీకుమారి, నళిని, భవాని, విజయ, దుర్గ, రాధారాణి, బుల్లియ్య తదితరులు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

కన్నా నాగరాజు కుటుంబానికి పరామర్శ

నాగాయలంక, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జడ్పీటీసీ మాజీ సభ్యుడు కన్నా నాగరాజు మాతృమూర్తి కొద్దిరోజుల క్రితం దివంగతులు కాగా, నాగరాజు కుటుంబసభ్యులను గురువారం లిఖిత కన్‌స్ట్రక్షన్స్ (హైదరాబాద్) అధినేత గడ్డిపాటి శ్రీనివాసరావు పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, ఉపసర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు,, ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరు శ్రీనివాసరావు, శీలం అశ్విన్ కుమార్, తుమ్మల చౌదరిబాబు, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, సబ్బినేని మహేష్ తదితరులు ఉన్నారు.

గుండేరులో పూడికతీత ప్రారంభం




పనులు ప్రారంభిస్తున్న పీసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్

ఘంటసాల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గుండేరు డ్రెయిన్‌లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఎస్‌డీఎంఎఫ్ నిధులు రూ.39.10 లక్షలతో ఘంటసాలపాలెం నుంచి కొడాలి ఎస్సీ కాలనీ వరకు 3.9 కిలోమీటర్ల దూరం ఈ పనులు చేపడుతున్నట్లు చైర్మన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన డ్రెయిన్లు గుండేరు, రత్నకోడు, లింగన్నకోడుల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, కృష్ణా మిల్క్ యూనియన్ కార్యవర్గ సభ్యుడు వేమూరి సాయివెంకటరమణ, డ్రెయినేజీ శాఖ డీఈఈ జె.బాబునాయక్, ఏఈఈ చిరంజీవి, టీడీపీ నేతలు గుత్తికొండ వరప్రసాద్, బండి పరాత్పరరావు, జనసేన నేతలు కోన రాజశేఖర్, కొండవీటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



జయరాం	-	విజయవాడ
క్యాపిటల్స్ సినిమాస్	-	విజయవాడ
పి.వి.పి సినీపొలిస్	-	విజయవాడ
ఊర్వశి ఐనాక్స్	-	విజయవాడ
ఎల్.ఇ.పి.ఎల్. ఐనాక్స్	-	విజయవాడ
పవర్ వన్ మాల్	-	విజయవాడ
సాయిరామ్	-	విజయవాడ 1టౌన్
స్వర్ణ కాంప్లెక్స్	-	ఇబ్రహీంపట్నం
రవీంద్ర సినిమాస్	-	పాయకాపురం
మిని రేవతి	-	మచిలీపట్నం
వరం సెంట్రల్	-	మచిలీపట్నం
భాస్కర్	-	గుడివాడ
దీపక్ మహల్	-	ఉయ్యూరు
మాగంటి	-	కైకలూరు
శ్రీనివాస మహల్	-	కంచికచెర్ల
నారాయణ	-	మైలవరం
సత్యనారాయణ	-	నూజివీడు
వెంకటేశ్వర పిక్ ప్యాలెస్	-	తిరువూరు
లక్ష్మీప్రసన్న	-	నందిగామ
సాగర్ టాకీస్	-	చల్లపల్లి



విజయవాడ	శైలజ	మచిలీపట్నం	సిరి కాంప్లెక్స్
విజయవాడ	స్వర్ణమల్టీప్లెక్స్	మచిలీపట్నం	వరం PVR INOX
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	గుడివాడ	ABR సినిమాస్
విజయవాడ	ఊర్వశి INOX	గుడ్లవల్లేరు	రామకృష్ణ
ఎంజిరోడ్	లైలా INOX	ముదినేపల్లి	పూర్ణిమ
లబ్బీపేట	పీవీపి సినీపోలీస్	కైకలూరు	జి3 విజయలక్ష్మి
లబ్బీపేట	పివిఆర్‌సినిమాస్	బంటుమిల్లి	శ్రీదుర్గామహల్
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	లక్ష్మీపురం	అంజనాసినీమ్యాక్స్
పటమట	LEPL INOX	మానికొండ	శ్రీవెంకటేశ్వర
అశోక్‌నగర్	పవర్1సినీపోలీస్	హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్
వన్‌టౌన్	సౌమ్య	నూజివీడు	ద్వారకకాంప్లెక్స్
పాయకాపురం	తారా స్క్రీన్స్	ఇబ్రహీంపట్నం	బాలాజీఐకానియా
గుణదల	రామ్ సినిమాస్	కొండపల్లి	శివకృష్ణ
పోరంకి	వెంకటకృష్ణ	కంచికచర్ల	పివిఆర్ సినీప్లెక్స్
కంకిపాడు	శ్రీరామచంద్ర	నందిగామ	జి3 మయూరి
ఉయ్యూరు	జి3 శ్రీనివాస	జగ్గయ్యపేట	శ్రీఅలంకార్‌సినిమాస్
పామర్రు	శివరామ్	వత్సవాయి	వెంకటేశ్వర
కూచిపూడి	సత్యసాయి	మైలవరం	సంఘమిత్ర
చల్లపల్లి	కోమల	తిరువూరు	న్యూప్యాలెస్
అవనిగడ్డ	రామకృష్ణ	విస్సన్నపేట	శ్రీరామ్
పెడన	శ్రీకృష్ణతులసి	గంపలగూడెం	రామమోహన్

ANNAPURNA STUDIOS (P) Ltd release

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999

AJB-235538

WANTED

» టీచర్స్ కావలెను: జై కిసాన్ స్టీల్ కంపెని ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, మెయిన్ బజార్, విజయవాడ-1లో HINDI, MATHS, PS, NS నిమిత్తము అనుభవం కలిగిన BED FULL TIME టీచర్స్ కావలెను. © 95057 31014, 79819 94744

AJB- 3165

★ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. జీతం 18K. సంప్ర: 9848999184 / 9640648899

AJH-15196

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5% Extra

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ.220/-

మచిలీపట్నం: 99854 11610, గుడివాడ: 99854 09737, చల్లపల్లి: 99854 11331. మైలవరం: 99854 00421, నందిగామ: 99854 11620, నూజివీడు: 99854 02464 తిరువూరు: 99854 09207, ఉయ్యూరు, పామర్రు: 99854 09737

కలర్ 30% EXTRA

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో మీ బంధుమిత్రులలో మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా? అయితే వారికి తీపి గుర్తుగా 'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి ఆత్మీయ శుభాకాంక్షలు

GST 5% Extra

ఆంధ్రజ్యోతి అందిస్తోంది

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్

జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్

మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234